http://www.agnidharanews.com

# అగ్నిధార

నిజాల నిప్పు కణిక

గురువారం 26 డిసెంబర్ 2024

ఎడిటర్: చేగొండ రవి కుమార్ యాదవ్

పేజీలు : 5 వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad

**విలేకరులు కావలెను**

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న అగ్నిధార తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 80088 17828

# తమది పేదల ప్రభుత్వం

- ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల్లో దళిత క్రైస్తవులే అధికం
- పేదల ప్రభుత్వం ఉన్నప్పుడు మీకు న్యాయం జరుగుతుంది
- ఇందిరమ్మ ఇళ్లలో ఎక్కువగా దళిత, గిరిజన క్రైస్తవులకు లబ్ధి చేకూరుతుంది
- పంట బోనస్ కూడా కర్షకులకు మా ప్రభుత్వం ఇస్తోంది.
- మెదక్ చర్చితో అనుబంధాన్ని గుర్తుచేసుకున్న సీఎం రేవంత్



మెదక్

క్రిస్మస్ పర్వదాన్ని పురస్కరించుకుని మెదక్ సీఎస్ఐ చర్చ్‌లో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. మెదక్ చర్చి శతాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహించుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఏసు భక్తులందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. వందేళ్లు పూర్తి చేసుకున్న మెదక్ చర్చి గొప్ప దేవాలయంగా గుర్తింపు పొందిందని తెలిపారు. చారిత్రక చర్చి అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు విడుదల చేసిందన్నారు. అలాగే మెదక్ చర్చితో తనకున్న అనుబంధాన్ని ఈ సందర్భంగా రేవంత్ గుర్తుచేశారు. పీసీసీ అధ్యక్షుడుగా ఇక్కడికి వచ్చి ఆశీస్సులు తీసుకున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి హోదాలో ఈ చర్చికి వస్తానని ఆనాడు మాట ఇచ్చానని గుర్తుచేసుకున్నారు. శతాబ్ది ఉత్సవాలు, భక్తులతో క్రిస్మస్ జరుపుకోవాలనే ఇక్కడకు వచ్చానని తెలిపారు. తమది పేదల ప్రభుత్వమని.. పేదలకు ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని చెప్పారు.

- మిగతా3లో



## గత ఏడాది అభివృద్ధి కొత్త పుంతలు తొక్కింది

- ఈరోజు కోట్లాది రూపాయలు విలువచేసే అభివృద్ధి ప్రాజెక్టులను శంకుస్థాపన చేస్తున్నాం
- కెన్-బెత్వా నదుల అనుసంధాన ప్రాజెక్టును ప్రారంభించిన మోదీ
- మధ్యప్రదేశ్ లోని ఖజురహోలో శంకుస్థాపన కార్యక్రమం
- రెండు నదుల నీటిని ప్రాజెక్టు నమూనాలో పోసిన మోదీ
- నదుల అనుసంధానం ద్వారా లక్షలాది రైతు కుటుంబాలకు లబ్ధి



## త్వరలోనే అతిషిని అరెస్టు చేస్తారు..

- ఆమ్ ఆద్మీ పార్టీ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ సంచలన వ్యాఖ్యలు
- తప్పుడు కేసులో ముఖ్యమంత్రి అతిషిని కేంద్ర ఏజెన్సీలు త్వరలోనే అరెస్టు చేయనున్నట్లు వ్యాఖ్య
- సీబీఐ, ఈడీ, ఐ-టీ ఏజెన్సీల మధ్య ఇటీవల సమావేశం జరిగింది
- తప్పుడు కేసులో సీఎంను అరెస్టు చేయాలనుకుంటున్నట్లు మాట్లాడుకున్నారు
- మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాల పథకాన్ని తాను బలికుండగా ఆగిపోనీయను



## మహిళలను నమ్మించి మోసం చేసిన రేవంత్ రెడ్డి సర్కార్

- మహిళలకు నెలకు రూ. 2500 ఇస్తామని సీఎం ప్రకటిస్తారని మహిళలకు ఆశించారు.
- రాష్ట్రంలోని ఒక్కో ఆడబిడ్డకు ప్రభుత్వం రూ. 30 వేలు బాకీ పడింది
- 18 ఏళ్లు నిండిన ఆడపిల్లలకు స్కూటీ ఇవ్వలేదు
- తక్షణమే స్కూటీల పంపిణీ కార్యక్రమాన్ని మొదలుపెట్టాలని కవిత డిమాండ్
- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

## అబద్దాల్లో కాంగ్రెస్‌కు ఆస్కార్ అవార్డు

- అంబేద్కర్‌ను అవమానించిన పార్టీ కాంగ్రెస్సే
- కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్
- అంబేద్కర్ ఆశయాలను అమలు చేస్తున్న పార్టీ బీజేపీ దేశ ప్రజల స్ఫూర్తి ప్రదాత వాజ్ పేయి.
- సిద్ధాంతానికి, నైతిక విలువలకు కట్టుబడి ప్రధాని పదవినే త్యజించిన మహనీయుడు..
- వాజ్ పేయి ఆశయాలను తూ.చ తప్పకుండా అమలు చేస్తున్న మోదీ ప్రభుత్వం



హైదరాబాద్

రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ అంబేద్కర్ ను అడుగడుగునా అవమానించిన పార్టీ కాంగ్రెస్, నేడు ఆయన పై మొసలి కన్నీరు కార్చడం విడ్డూరమని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ విమర్శించారు. అబద్దాలను ప్రచారం చేయడంలో కాంగ్రెస్ గోబెల్స్ ను మించి పోయిందని, అబద్దాల్లో ఆస్కార్ అవార్డు ఇవ్వాల్సి వస్తే.. అది కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని ఎద్దేవా చేశారు. అంబేద్కర్

- మిగతా3లో

# పల్లెల్లో కనిపించని జోష్

- పంచాయతీ ఎన్నికలు నిర్వహించేందుకు రెడీ అవుతున్నా సర్కార్
- ఒకప్పుడు ఎన్నికల గడువుకు ఆరు నెలల ముందే గ్రామాల్లో హడావిడి మొదలయ్యేది
- టికెట్ల కోసం ఎమ్మెల్యేల దగ్గర క్యూకట్టి పైరవీలు చేసుకునేవారు
- పంచాయతీలను ఏకగ్రీవం చేసేందుకు గ్రామపెద్దలు కసరత్తు ప్రారంభించేవారు
- ఈసారి పరిస్థితి భిన్నంగా ఉంది. ఎక్కడా, ఎలాంటి సందడి కనిపించడం లేదు.



హైదరాబాద్

త్వరలో పంచాయతీ ఎన్నికలు నిర్వహించేందుకు సర్కార్ రెడీ అవుతున్నా, పల్లెల్లో మాత్రం జోష్ కనిపించడం లేదు... ఈ ఏడాది ఫిబ్రవరి మొదటి వారంలో సర్పంచుల పదవీ కాలం ముగిసింది. ఒకప్పుడు ఎన్నికల గడువుకు ఆరు నెలల ముందే గ్రామాల్లో హడావిడి మొదలయ్యేది. టికెట్ల కోసం ఎమ్మెల్యేల దగ్గర క్యూకట్టి పైరవీలు చేసుకునేవారు. పార్టీలు, కులాల వారీగా విందు రాజకీయాలు జోరుగా సాగేవి. కొన్నిచోట్ల చాటుమాటుగా సర్పంచ్పదవులకు వేలం పాటలు నిర్వహించేవారు. పంచాయతీలను ఏకగ్రీవం చేసేందుకు గ్రామపెద్దలు కసరత్తు ప్రారంభించేవారు. కానీ ఈసారి పరిస్థితి భిన్నంగా ఉంది. ఎక్కడా, ఎలాంటి సందడి కనిపించడం లేదు. ఒకప్పుడు గ్రామాల్లో సర్పంచ్

- మిగతా3లో

## అంబేద్కర్ బతికినన్ని రోజులు ఆయన్ను కాంగ్రెస్ అవమానించింది

- ఇంటింటికీ తిరిగి కాంగ్రెస్ నిజస్వరూపాన్ని తెలియజేయాలి..
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పిలుపు
- ఎన్నికల్లో పోటీ చేసిన అంబేద్కర్‌ను కాంగ్రెస్ ఓడించింది
- మంత్రిగా ఉన్న అంబేద్కర్‌తో నెహ్రూ రాజీనామా చేయించారు



హైదరాబాద్

ప్రజాస్వామ్యంపై మాట్లాడే హక్కు కాంగ్రెస్‌కు లేదని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి విమర్శించారు. అంబేద్కర్ బతికినన్ని రోజులు ఆయన్ను కాంగ్రెస్ అవమానించిందని అన్నారు. హైదరాబాద్‌లోని బీజేపీ కార్యాలయంలో వాజ్ పేయి శతజయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికల్లో పోటీ చేసిన అంబేద్కర్‌ను కాంగ్రెస్ ఓడించిందని తెలిపారు. మంత్రిగా ఉన్న

- మిగతా3లో

# గత ఏడాది అభివృద్ధి కొత్త పుంతలు తొక్కింది




**ఖజురహో:** నధుల అనుసంధానంలో మొదటిదైన కెన్-బెత్వా నధుల అనుసంధాన ప్రాజెక్టును ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మధ్యప్రదేశ్‌లోని ఖజురహోలో బుధవారంనాడు ప్రారంభించారు. రెండు నదుల జలాలను ఆయన ప్రాజెక్టు నమూనాలో పోశారు. అనంతరం రిమోట్ బటన్ సాయంతో ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు. మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ శత జయంతిని పురస్కరించుకుని మోదీ ఈ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు. కెన్-బెత్వా రీవర్ లింకింగ్ నేషనల్ ప్రాజెక్టు ద్వారా మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్‌లోని వివిధ జిల్లాలకు ఇరిగేషన్ సౌకర్యాలు అందుబాటులోకి వచ్చి లక్షలాది మంది రైతు కుటుంబాలకు లబ్ధి చేకూరనుంది. తాగునీటి సౌకర్యం కూడా ఈ ప్రాంత వాసులకు లభ్యమవుతుంది. ప్రాజెక్టు శుంకుస్థాపన సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మోదీ మాడ్లాడుతూ, ఈరోజు యావత్ ప్రపంచం క్రిస్మమ్ వేడుక జరుపుకుంటోందని, దేశవిదేశాల్లోని క్రైస్తవులందరికీ శుభాకాంక్షలని అన్నారు. ముఖ్యమంత్రి మోహన్ లాల్ యాదవ్ సారధ్యంలోని మధ్యప్రదేశ్ ప్రభుత్వం ఈ రోజుతో ఏడాది పూర్తి చేసుకుంటున్నందున ఆయనకు, బీజేపీ కార్యకర్తలకు, రాష్ట్ర ప్రజలకు అభినందలు తెలియజేస్తున్నానని చెప్పారు. గత ఏడాది అభివృద్ధి కొత్త పుంతలు తొక్కిందని, ఈరోజు కోట్లాది రూపాయలు విలువజేసే అభివృద్ధి ప్రాజెక్టులను శంకుస్థాపన చేస్తున్నామని చెప్పారు. కెన్-బెత్వా రీవర్ లింకింగ్ ప్రాజెక్టును కూడా ఇక్కడ శంకుస్థాపన చేస్తున్నామన్నారు. ఇదేరోజు భారతరత్న వాజ్‌పేయి శతజయంతి ఉత్సవాలు జరుపుకొంటున్నామని, ఇది సుపరిపాలన పండుగని, సుపరిపాలన అంటేనే బీజేపీ అని మోదీ అన్నారు.

**బుందేల్‌ఖండ్ ప్రజలకు కాంగ్రెస్ చేసిందేమీ లేదు**

ఈ సందర్భంగా మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ మాట్లాడుతూ, బుందేల్‌ఖండ్ ప్రజలకు ఏళ్ల తరబడి కాంగ్రెస్ అబద్ధాలు చెబుతూ వచ్చిందన్నారు. ఈ ప్రాంతానికి ప్యాకేజీ ఇస్తామని హామీలు ఇచ్చి నెరవేర్చలేదన్నారు. ఈరోజు బుందేల్‌ఖండ్‌లోని 11 జిల్లాలకు తాగునీరు, ఇరిగేషన్, ఇండస్ట్రీలకు జలాలు అందనున్నాయని చెప్పారు.

**వాజ్‌పేయి స్మారక స్టాంపు విడుదల**

కెన్-బెత్వా రివర్ లింగ్ ప్రాజెక్టు సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వాజ్‌పేయి శతజయంతిని పురస్కరించుకుని స్మారక తపాలా బిళ్లను, రూ.100 నాణేన్ని మోదీ విడుదల చేశారు. అటల్ గ్రామ్ సుశాన్ బిల్డింగ్‌లకు ప్రధాని శంకుస్థాపన చేశారు.

# ఢిల్లీని కమ్మేసిన దట్టమైన పొగమంచు.. విమానాల రాకపోకలకు అంతరాయం..!



దేశ రాజధాని ఢిల్లీని దట్టమైన పొగమంచు కమ్మేసింది. ఉష్ణోగ్రతలు భారీగా పడిపోయాయి. ఈ క్రమంలో బుధవారం ఉదయం ఢిల్లీలోని కొన్ని ప్రాంతాల్లో దట్టమైన పొగమంచు ఆవరించింది. ఓ వైపు ఆకాశం మేఘావృతమై ఉండగా.. మరో వైపు చలితో జనం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మంగళవారం రాత్రి నగరంలో పలుచోట్ల జల్లులు కురవడంతో నగరం ఒక్కసారిగా చలి కొనసాగుతున్నది. నగరంలో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 22 డిగ్రీలు, కనిష్ఠంగా 9 డిగ్రీల వరకు ఉండొచ్చని చెప్పింది. ఈ సీజన్‌లో పగటి ఉష్ణోగ్రత సాధారణం కంటే కొంచెం ఎక్కువగా ఉన్నప్పటికీ మంగళవారం రాత్రి ఢిల్లీలోని కొన్ని ప్రాంతాల్లో వర్షం కురిసింది. సెంట్రల్, సౌత్, ఈస్ట్ ఢిల్లీలోని పలు ప్రాంతాల్లో వానపడింది. గరిష్ట ఉష్ణోగ్రత 20.8 డిగ్రీల సెల్సియస్‌గా నమోదైంది. ఇది సీజన్‌లో సాధారణం కంటే గరిష్ఠ ఉష్ణోగ్రత కావడం విశేషం. ఇక ఢిల్లీలో వాయు కాలష్యం స్వల్పంగా తగ్గింది. బుధవారం 6 గంటలకు ఏక్యూఐ 363గా నమోదైంది. ప్రస్తుతం ఢిల్లీలో గ్రేడెడ్ రెస్పాన్స్ యాక్షన్ ప్లాన్ స్టేజ్-4 అమలవుతున్నది. ఇందులో భాగంగా నిర్మాణ కార్యకలాపాలపై పూర్తిగా నిషేధం అమలులో ఉంటుంది. నగరంలో ట్రక్కులు ప్రవేశించకుండా నిషేధం ఉంటుంది. విమానాల రాకపోకలకు అంతరాయం.. నగరవ్యాప్తంగా భారీగా పొగమంచు నేపథ్యంలో విమానాల రాకపోకలకు అంతరాయం కలుగుతుందని ఢిల్లీ అంతర్జాతీయ విమానాశ్రయం ప్రయాణికులకు తెలిపింది. విమానాలు ఆలస్యం కావడంతో పాటు రద్దయ్యే అవకాశాలున్నాయని పేర్కొంది. అప్‌డేట్స్ కోసం విమానాయాన సంస్థలను సంప్రదించాల్సిందిగా ప్రయాణికులకు సూచించింది. విమాన షెడ్యూల్‌ల కోసం విమానయాన సంస్థలతో తనిఖీ చేయాలని ప్రయాణికులను కోరారు. ఇండిగో ఎయిర్‌లైన్స్ కూడా ప్రయాణికులు విమానాశ్రయానికి బయలుదేరే ముందు.. విమాన స్టేటస్‌ని చూసుకోవాలని కోరింది. పొగమంచు కారణంగా రైలు సర్వీసులకు అంతరాయం కలిగింది. పొగమంచు కారణంగా ఢిల్లీకి వెళ్లే కనీసం 20 రైళ్లు ఆలస్యంగా నడిచాయి. ప్రభావిత రైళ్లలో గోవా ఎక్స్‌ప్రెస్, పూర్వా ఎక్స్‌ప్రెస్, కాళింది ఎక్స్‌ప్రెస్ మరియు రేవా-ఆనంద్ విహార్ టెర్మినల్ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ ఉన్నాయి.

## ఈసీపై కాంగ్రెస్ కేసు



**న్యూఢిల్లీ :** కేంద్ర ఎన్నికల సంఘానికి , కాంగ్రెస్‌కు మధ్య వివాదం మరింత ముదిరింది. ఇప్పటికే.. ఎన్నికల నిర్వహణపై పలు ఆరోపణలు చేస్తున్న కాంగ్రెస్ పార్టీ.. తాజాగా మరో కీలక నిర్ణయం తీసుకుంది.. ఎన్నికల నిర్వహణ నియమాలను సవరిస్తూ ఎన్నికల సంఘం ఇటీవల జారీ చేసిన ఆదేశాలను కాంగ్రెస్ పార్టీ సుప్రీం కోర్టులో సవాల్ చేసింది. ఎన్నికల ప్రక్రియపై నిజాయితీ వేగంగా తుడిచిపెట్టుకుపోతోందని, దాన్ని పునరుద్ధరించడంలో సుప్రీంకోర్టు తోడ్పాటు అందించగలదని పిటిషన్ దాఖలు చేసిన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరామ్ రమేష్ తెలిపారు. ఎన్నికలకు సంబంధించిన ఎలక్ట్రానిక్ రికార్డులను ఎవరైనా తనిఖీ చేసేందుకు అనుమతించే నిబంధనల్లో ఎన్నికల సంఘం మార్పులు చేసింది. పోలింగ్‌కు సంబంధించిన సీసీ టీవీ ఫుటేజ్, వెబ్‌కాస్టింగ్ రికార్డులను, అభ్యర్థులకు చెందిన వీడియో రికార్డులను తనిఖీ చేయకుండా నిషేధం విధించింది. ఎన్నికల సంఘం సిఫార్సు మేరకు ఎన్నికల నిర్వహణ నిబంధనలను కేంద్ర న్యాయశాఖ సవరించింది. ఎన్నికల సంఘం నిర్ణయాన్ని కాంగ్రెస్ తీవ్రంగా ఖండించింది. స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించాల్సిన ఎన్నికల కమిషన్ ఏకపక్షంగా, ప్రజలతో సంప్రదింపులు లేకుండా ఎన్నికల ప్రక్రియ నిబంధనల్లో మార్పులు చేయడం దారుణమంటూ కాంగ్రెస్ నేతలు పేర్కొంటున్నారు. ఎన్నికల నిర్వహణపై కాంగ్రెస్ చేసిన ఆరోపణలను ఈసీ తోసిపుచ్చింది. మరోవైపు మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఎలాంటి అవకతవకలు జరగలేదని ఎన్నికల సంఘం స్పష్టం చేసింది.. ప్రతి నియోజకవర్గంలో 10 వేల బోగస్ ఓట్లను చేర్పించారన్న ఆరోపణల్లో నిజం లేదని కూడా ఎన్నికల సంఘం వెల్లడించింది.

# పీవీ సింధు పెళ్లి జరిగిన రిసార్టు విశేషాలు మీకు తెలుసా?



**హైదరాబాద్:** బ్యాడ్మింటన్ ప్లేయర్ పీవీ సింధు హైదరాబాదీ వ్యాపారవేత్త వెంకట దత్త సాయిని పెళ్లి చేసుకున్న విషయం తెలిసిందే. ఆ జంట ఉదయ్‌పూర్‌లోని ఓ రిసార్టులో పెళ్లాడారు. ఆ వెడ్డింగ్ వేదిక గురించి కొన్ని విషయాలు తెలుసుకుందాం. చాలా విలాసవంతమైన, ప్రత్యేకమైన రఫేల్స్ ఉదయ్‌పూర్ రిసార్టులో సింధు పెళ్లి జరిగింది. ఆ కళ్యాణ వేదిక ఇప్పుడు టాక్ ఆఫ్ ద టౌన్‌గా మారింది. సుందరమైన ప్రదేశంలో ఉన్న ఆ ఫైవ్ స్టార్ స్పాట్.. సింధు జీవితంలో ఓ ప్రత్యేకంగా నిలిచింది. 21 ఎకరాలు ఉన్న ఆ ప్యాలెస్ .. ఫ్రెంచ్ ఆల్ట్రా లగ్జరీ బ్రాండ్ రఫేల్స్ హెూటల్స్ అండ్ రిసార్ట్స్ ప్రాపర్టీగా గుర్తింపు ఉన్నది. సింగపూర్‌కు చెందిన రఫేల్స్ హెూటల్ కూడా ఆ వేదికలోనే ఉన్నట్లు తెలిసింది. ఉదయ్ సాగర్ చెరువు మధ్యలో ఆ హెూటల్ ఉంది. అరావలీ పర్వత అందాలు అక్కడ పర్యాటకుల్ని అమితంగా ఆకర్షిస్తుంటాయి. రిసార్టులోని వృక్షాలు, జంతువులు కూడా స్పెషల్ అట్రాక్షన్‌గా నిలుస్తాయి. ఆ ఖరీదైన హెూటల్‌లో ఒక రాత్రి అకామిడేషన్ సుమారు లక్ష వరకు ఉంటుందని భావిస్తున్నారు. ప్రైవేట్ పూల్స్, ఆర్ట్‌వర్క్స్, లాన్లు.. ఎంతో ప్రత్యేకంగా, ఆకర్షణీయంగా ఉంటాయి. యురోప్‌కు చెందిన పల్లాడియన్ ఆర్కిటెక్చర్ స్టయిల్‌లో ఆ హెూటల్ ప్రాపర్టీని డెకరేట్ చేశారు. రాజ్‌పుత్-మొఘల్ ప్రావీణ్యం కూడా ఆ హెూటల్ అందాల్లో కనిపిస్తుంది. చాలా లగ్జరీ రూమ్‌లు, సూట్‌లు ఉన్నాయి. డైనింగ్, స్పా, రఫేల్స్ లాంగ్ బార్, రైటర్స్ బార్ ఉన్నాయి. క్రికెటర్ హార్దిక్ పాండ్యా, అతని మాజీ భార్య నటాషా స్టాన్‌కోవిక్.. గత ఏడాది ఈ హెూటల్‌లోనే తమ వెడ్డింగ్ స్మృతులను గుర్తు చేసుకున్నారు.

## పార్లమెంట్ సమీపంలో వ్యక్తి ఆత్మహత్యాయత్నం



దేశ రాజధాని ఢిల్లీలోని పార్లమెంట్ భవనం సమీపంలో కలకలం రేగింది. ఓ వ్యక్తి ఒంటిపై కిరోసిన్ పోసుకుని నిప్పంటించుకున్నాడు. లోకల్ పోలీసులు, రైల్వే పోలీసులు, స్థానికులు తక్షణమే స్పందించి మంటలను ఆర్పేశారు. అతడిని రామ్ మనోహర్ లోహియా ఆస్పత్రికి తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఢిల్లీ పోలీసులు తెలిపారు. ఘటనకు పాల్పడిన వ్యక్తి ఉత్తరప్రదేశ్ రాష్ట్రం, బాగ్‌పట్ జిల్లాకు చెందిన జితేంద్రగా గుర్తించారు. పార్లమెంట్ సమీపంలోని రైల్వే భవన్ ఆవరణలో బుధవారం సాయంత్రం ఈ ఘటన చోటుచేసుకుంది.

## లోయలో పడిన బస్సు.. ముగ్గురు మృతి



ఉత్తరాఖండ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. నైనిటల్ జిల్లాలో ప్రయాణికులతో వెళ్తున్న బస్సు లోయలో పడింది ఈ ఘటనలో ముగ్గురు ప్రాణాలు కోల్పోగా.. పదుల సంఖ్యలో గాయపడ్డారు. బస్సు 27 మంది ప్రయాణికులతో అల్మోరా నుంచి హల్ద్వానీకి వెళ్తోంది. భీమ్‌తల్ నగర సమీపంలోని రాగానే బస్సు ఓ వంపు వద్ద అదుపుతప్పి 1,500 అడుగుల లోతైన లోయలోకి పడిపోయింది. ఈ ఘటనలో ముగ్గురు ప్రయాణికులు ప్రాణాలు కోల్పోయారు. సుమారు 24 మంది గాయపడ్డారు. ప్రమాద సమాచారం అందుకున్న పోలీసులు, ఎస్డీఆర్ఎఫ్, అగ్నిమాపక శాఖ అధికారులు ఘటనాస్థలికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. దాదాపు 15 అంబులెన్స్‌లు ఘటనాస్థలికి చేరుకొన్నాయి. క్షతగాత్రులను రోప్‌ల సాయంతో రక్షించి ఆసుపత్రికి తరలించారు.

## త్వరలోనే అతిషిని అరెస్టు చేస్తారు



**న్యూఢిల్లీ:** ఆమ్ ఆద్మీ పార్టీ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ సంచలన వ్యాఖ్యలు చేశారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందే తప్పుడు కేసులో ముఖ్యమంత్రి అతిషిని కేంద్ర ఏజెన్సీలు త్వరలోనే అరెస్టు చేయనున్నట్టు వ్యాఖ్యానించారు. అతిషితో కలిసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేజ్రీవాల్ మాట్లాడుతూ, సీబీఐ, ఈడీ, ఐ-టీ ఏజెన్సీల మధ్య ఇటీవల సమావేశం జరిగిందని, తప్పుడు కేసులో సీఎంను అరెస్టు చేయాలనుకుంటున్నట్టు మాట్లాడుకున్నారని, ఆ సమాచారం తన వద్ద ఉందని చెప్పారు. సీఎం అరెస్టుకు ముందే తన నివాసంలోనూ సౌరభ్ భరద్వాజ్ ఇతర ఆప్ నేతల ఇళ్లలోనూ కేంద్ర ఏజెన్సీలు సోదాలు నిర్వహిస్తాయని అన్నారు. "గత పదేళ్లలో ఢిల్లీకి బీజేపీ చేసిందేమీ లేదు. కేజ్రీవాల్‌ను నిదించడమే పనిగా పెట్టుకుని ఇప్పుడు ఓట్లు అడుగుతున్నారు. ఆమ్ ఆద్మీ పార్టీ చేసిన పనుల ఆధారంగానే ప్రచారం సాగిస్తోంది" అని మాజీ సీఎం చెప్పారు. ఆప్ ప్రభుత్వం సీనియర్ సిటిజన్ల వైద్య సాయం కోసం 'మహిళా సమ్మాన్ యోజన' సహా పలు పథకాలను ఆప్ ప్రభుత్వం తెచ్చిందన్నారు. వీటి కోసం ప్రజలు రిజిస్ట్రేషన్ చేయించుకోవడం బీజేపీకి నచ్చడం లేదన్నారు. ఢిల్లీ క్యాబినెట్ ఇప్పటికే రూ.1,000 అలవెన్స్‌ను ఆమోదించిందని, నోటీఫికేషన్ కూడా జారీ చేసిందని చెప్పారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాల పథకాన్ని తాను బతికుండగా ఆగిపోనీయనని చెప్పారు.

**అరెస్టు చేసినా...**

కాగా, ఢిల్లీలోని మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాలను నిలిపివేసేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందనే విశ్వసనీయ సమావేశం కేజ్రీవాల్ వద్ద ఉందని అతిషి తెలిపారు. "వాళు నన్ను అరెస్టు చేసినా న్యాయవ్యవస్థ, రాజ్యాంగంపై నాకు నమ్మకం ఉంది. తప్పుడు ఆరోపణలు చేసినా తప్పనిసరిగా బెయిల్ వస్తుందనే నమ్మకం ఉంది" అని సీఎం అన్నారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు వచ్చే ఏడాది ఫిబ్రవరిలో జరగాల్సి ఉన్నాయి.

## ఆ పబ్లిక్ నోటీసులు తప్పుడువి.. ఇదంతా బీజేపీ కుట్ర : ఢిల్లీ సీఎం అతిషి




ఇవాళ పత్రికల్లో వచ్చిన పబ్లిక్ నోటీసులు తప్పుడువని, అదంతా బీజేపీ కుట్ర అని ఢిల్లీ ముఖ్యమంత్రి అతిషి అన్నారు. ఆప్ ప్రభుత్వాన్ని బ్లేమ్ చేయడం కోసం బీజేపీ నేతలు కొంతమంది అధికారులపై ఒత్తిడి తెచ్చి ఆ పబ్లిక్ నోటీస్‌లు వచ్చేలా చేశారని ఆమె ఆరోపించారు. మహిళా సమ్మాన్ యోజన, వృద్ధులకు ఉచిత వైద్యం అందించే సంజీవని యోజన పథకాలను నోటిఫై చేయలేదని ఇవాళ ఢిల్లీ ప్రభుత్వం పబ్లిక్ నోటీస్ రిలీజ్ చేసింది. ఆ నోటీస్ ఢిల్లీలోని అన్ని ప్రధాన పత్రికల్లో అచ్చుయ్యింది. దాంతో ఎన్నికల్లో ఓట్ల కోసం హామీలు ఇచ్చిన కేజ్రీవాల్.. ఇప్పుడు వాటిని తుంగలో తొక్కుతున్నారని, మహిళా సమ్మాన్ యోజన పథకాన్ని నోటిఫై చేయలేదని ఆప్ సర్కారు పబ్లిక్ నోటీస్ ఇవ్వడం ద్వారా ప్రజలకు ఇచ్చిన మాట తప్పిందని బీజేపీ నేతలు విమర్శించారు. ఈ నేపథ్యంలో ఈ అంశంపై ఢిల్లీ సీఎం అతిషి స్పందించారు. 'ఇవాళ వార్తా పత్రికల్లో అచ్చుయిన పబ్లిక్ నోటీస్‌లు తప్పుడువి. బీజేపీ నేతల ఒత్తిడి మేరకు ప్రభుత్వంలోని కొందరు అధికారులు ఆ నోటీస్‌లు ఇచ్చారు. ఇదంతా బీజేపీ కుట్ర. ఈ తప్పుడు నోటీస్ ఇచ్చిన అధికారులపై పాలనా యంత్రాంగం, పోలీసులు తగిన చర్యలు తీసుకుంటారు. మహిళా సమ్మాన్ యోజన, సంజీవని యోజన పథకాలు ఇప్పటికే ప్రజా బాహుళ్యంలోకి వెళ్లాయి. వాటిని కచ్చితంగా అమల్లోకి తీసుకొస్తాం' అని సీఎం అతిషి హామీ ఇచ్చారు.

## భక్తజన సంద్రంగా శబరిమల

**తిరువనంతపురం :** శబరి మల భక్తజనసంద్రంగా మారింది. శబరిమలకు రికార్డు స్థాయిలో అయ్యప్ప భక్తులు పోటెత్తుతున్నారు. శరణుఘోషతో శబరిమల ప్రతిధ్వనిస్తోంది. కిలో మీటర్ల మేర క్యూ లైన్లు కిక్కిరిసిపోతున్నాయి. అయ్యప్ప దర్శనం కోసం 12 గంటలకు పైగా సమయం పడుతోంది. సోమవారం సన్నిధానాన్ని దర్శించుకున్న భక్తుల సంఖ్య లక్ష మార్క్ ను టచ్ చేసింది. లక్షా ఆరు వేల మంది భక్తులు అయ్యప్ప సన్నిధానాన్ని దర్శించారు. ఈ సీజన్‌లో ఇది రికార్డు. అయ్యప్ప నెల దర్శనం, నక్షత్ర దర్శనాల కోసం భక్తులు ముందస్తుగా రిజర్వేషన్ చేసుకుని తరలివచ్చారు. స్పాట్ బుకింగ్ ద్వారా 22,769 మంది దర్శనాలు చేసుకున్నారు.ఇక ఈ సీజన్‌లో నిన్నటి వరకు మొత్తం30,78,050 మంది భక్తులు శబరిమలను సందర్శించారు. గతేడాది కంటే ఈసారి 4, 45,000 మంది భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. రద్దీ అంతకంతకూ పెరుగుతూనే ఉంది. ఇక ఇవ్వాళ్టి నుంచి రష్ మరింత పెరిగే అవకాశం వుంది. ఇప్పటికే కిలోమీటర్ల మేర క్యూ లైన్‌లు కిటకిటలాడుతున్నాయి. రెండు మూడు రోజుల క్రితం వరకు భక్తుల సంఖ్య 80 వేల వరకు ఉండేది. భక్తుల సంఖ్య లక్షను క్రాస్ చేసింది. కానీ ఏర్పాట్లు ఆ స్థాయిలో లేకపోవడంపై భక్తులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. రద్దీ వేల సంఖ్యలో ఉంటే క్రమబద్దీకరించడానికి పోలీసుల సంఖ్య వందల్లో కూడా లేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

# అబద్దాల్లో కాంగ్రెస్‌కు ఆస్కార్ అవార్డు

-మొదటిపేజీ తరువాయి

గురించి మాట్లాడుతున్న కాంగ్రెస్ హయాంలో భారతరత్న అవార్డు అంబేద్కర్ కు ఎందుకు ఇవ్వలేదో సమాధానం చెప్పాలన్నారు. పార్టీ 1954 నుండి 1988 వరకు నెహ్రూ, ఇందిరా, కామరాజ్ సహా 21 మందికి భారతరత్న అవార్డును ప్రకటించారు. కానీ రాజ్యాంగాన్ని రచించిన అంబేద్కర్ కు మాత్రం ఇవ్వలేదు. ఆయన ఎందులో తక్కువ. ఆయన చేసిన తప్పేంది? అని ప్రశ్నించారు. వాజ్ పేయి జయంతి సందర్భం గా హైదరాబాద్ లోని నాంపల్లి బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు, బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు డాక్టర్ కె.లక్ష్మణ్, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు, ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్. కుమార్ తదితరులతో కలిసి మాజీ ప్రధాని వాజ్ పేయి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారితో కలిసి బీజేవైఎం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ ఏమన్నారంటే. మాజీ ప్రధానమంత్రి, భారతరత్న అటల్ బిహారీ వాజ్ పేయి జయంతి సందర్భంగా ఘనంగా కార్యక్రమాలు నిర్వహించుకోవడం సంతోషం. భారతదేశ



వైభవాన్ని, నైతిక విలువలను ప్రపంచవ్యాప్తంగా చాటి చెప్పిన నేత వాజ్ పేయి. దేశ ప్రజలకు స్ఫూర్తి ప్రదాత వాజ్ పేయి. ప్రోక్రాన్ అణుపరీక్షలు, స్వర్ణ చతుర్భుజీ, గ్రామీణ సడక్ యోజన వారి చలువే. పార్లమెంట్ లో బలనిరూపణ విషయంలో అనేక మంది ఇతర పార్టీలో ప్రభుత్వానికి మద్దతిచ్చేందుకు సిద్ధంగా ఉన్నా, నీతి, నిజాయితీగా వ్యవహరించి పదవిని కోల్పోయిన మహనీయుడు వాజ్ పేయి. అంబేద్కర్ స్పూర్తితో వాజ్ పేయి నడిచారు. వాజ్ పేయి అడుగుజాడల్లో ఆయన ఆశయాలను తూ.చ తప్పకుండా అమలు చేస్తున్న వ్యక్తి ప్రధాని నరేంద్రమోదీజీ. అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న నాయకుడు. నాటి కేసీఆర్, నేటి రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రజలకు 70 ఎంఎం సినిమాలు, గ్రాఫిక్స్ చూపుతూ ప్రజలను మోసం చేస్తోందే తప్ప ఇచ్చిన హామీలను మాత్రం అమలు చేయడం లేదు. అంబేద్కర్ విషయంలో అబద్దాలను ప్రచారం చేస్తున్నారు. అబద్దాలను ప్రచారం చేయడంలో ఆస్కార్ ను మించి అవార్డు ఇవ్వాల్సి వస్తే అది కాంగ్రెస్ పార్టీకే దక్కుతుంది. అంబేద్కర్ ను అడుగడుగునా అవమానించి కాంగ్రెస్ పార్టీ. రెండు సార్లు లోక్ సభ ఎన్నికల్లో ఓడించేందుకు స్వయంగా నెహ్రూ ప్రచారం చేశారు. పార్లమెంట్ సెంట్రల్ హాల్లో అంబేద్కర్ చిత్ర పటాన్ని ఏర్పాటు చేసేందుకు కూడా అంగీకరించని దుర్మార్గపు పార్టీ కాంగ్రెస్ పార్టీ. దళిత వ్యతిరేక పార్టీ. 1954 నుండి 1988 వరకు నెహ్రూ, ఇందిరాగాంధీ వరకు 21 మందికి భారత రత్న ఇస్తే... అంబేద్కర్ కు మాత్రం ఆ అవార్డు ఇవ్వకుండా అవమానించిన మోసపూరిత పార్టీ కాంగ్రెస్.
అంబేద్కర్ ఆశయాలను తూ.చ తప్పకుండా అమలు చేస్తున్న పార్టీ బీజేపీ. అంబేద్కర్ పంచ్ తీర్థ్ ను ఏర్పాటు చేసి ఆయన ఖ్యాతిని దశదిశలా చాటి చెబుతున్న పార్టీ బీజేపీ. వారికి భారత రత్న అవార్డు ఇచ్చి గౌరవించిన పార్టీ బీజేపీ.

# పల్లెల్లో కనిపించని జోష్

-మొదటిపేజీ తరువాయి

పదవికి మంచి క్రేజ్ ఉండేది. ఫండ్స్, పవర్స్ ఉండడం వల్ల ఓ పది పనులు చేస్తే.. పేరు రావడంతో పాటు చేతిలో నాలుగు పైసలు ఆడేవి. కానీ గడిచిన పదేండ్లలో పరిస్థితి మారిపోయింది. ఎన్నికల్లో లక్షలకు లక్షలు ఖర్చు పెట్టి గెలిస్తే, అప్పటి ప్రభుత్వం పల్లె ప్రగతి పేరుతో సర్పంచులపై పనుల భారం మోపింది. మెడ మీద కత్తి పెట్టి మరీ పనులు చేయించింది. దీంతో దొరికినకాడల్లా మిత్తికి తెచ్చి, నగలు కుదవబెట్టి, చివరికి భార్య మెడలో పుస్తెలమ్మి సర్పంచ్లు పనులు చేశారు. కానీ తర్వాత బిల్లులు ఇవ్వకపోవడంతో సర్పంచులంతా అప్పులపాలయ్యారు. ఈ క్రమంలో అప్పుల వాళ్ల వేధింపులు భరించలేక దాదాపు 60 మంది సర్పంచులు ఆత్మహత్య చేసుకున్నారు. ఇప్పటికీ బకాయిల కోసం తిరుగుతున్న మాజీ సర్పంచులను చూసి గ్రామాల్లో చాలామంది ఆ పదవి పేరు చెప్తేనే ఆమడదూరం పోతున్నారు. అందుకే ప్రభుత్వం ఓవైపు ఎన్నికలకు రెడీ అవుతున్నా.. పల్లెల్లో మాత్రం జోష్ కనిపించడం లేదని పలువురు చెబుతున్నారు.గత పదేండ్లలో అప్పటి సర్కార్ వ్యవహరించిన తీరుతో పంచాయతీల్లో అభివృద్ధి సంగతేమో గానీ, సర్పంచులు మాత్రం అప్పులపాలై రోడ్డునపడ్డారు. అప్పటి మంత్రులు, ఎమ్మెల్యేల ఆదేశాలతో ఎలాంటి సర్క్యులర్లు, జీవోలు లేకుండా సర్పంచులు పల్లెల్లో అభివృద్ధి పనులు చేపట్టారు. పల్లె ప్రగతి పనుల్లో భాగంగా పల్లె ప్రకృతి వనాలు, రైతు వేదికలు, వైకుంఠధామాలు, మన ఊరు- మన బడి పనులు చేయడంతో పాటు క్రీడా ప్రాంగణాలు నిర్మించారు. వీధిలైట్ల నిర్వహణ, మురుగు కాలువల నిర్మాణం, మిషన్ భగీరథ, పారిశుధ్యం తదితర పనుల కోసం సొంతంగా ఖర్చు చేశారు.ఈ క్రమంలో చాలామంది సర్పంచులు 3 నుంచి 5 రూపాయల మిత్తికి అప్పులు తెచ్చారు. ఇంకొందరు సర్పంచులు భార్య మెడలోని పుస్తెలమ్మి మరీ అభివృద్ధి పనులు చేపట్టారు. కానీ సర్కార్ నుంచి బిల్లులు రాకపోవడం, వడ్డీల భారం రోజురోజుకు పెరిగిపోవడంతో చేసిన అప్పులు తీర్చలేక ఆగమయ్యారు. అప్పులవాళ్ల వేధింపులు భరించలేక దాదాపు 60 మందికి పైగా సర్పంచులు ఆత్మహత్య చేసుకున్నారు. వందలాది మంది తమ పదవులకు రాజీనామా చేశారు. అప్పటి మంత్రి కేటీఆర్ నియోజకవర్గం సిరిసిల్లలోని ఇల్లంతకుంట మండలం సోమరాంపేట సర్పంచ్ వద్దే ఆనంద్ రెడ్డి బిల్లులు రాక ఆత్మహత్య చేసుకున్నారు.హనుమకొండ జిల్లా పరకాల మండలం హైబోట్ పల్లి సర్పంచ్ కంచ కుమారస్వామి సూసైడ్చేసుకున్నారు. కాగా, అప్పులు చేసి ఆయన కట్టించిన శ్మశాన వాటికలో కుమారస్వామి డెడ్బాడీకే తొలి దహన సంస్కారం కావడం అప్పట్లో కలచివేసింది. రంగారెడ్డి జిల్లా కాశగూడెం గ్రామ సర్పంచ్ అజారుద్దీన్, సంగారెడ్డి జిల్లా నాగిల్గిద్ద మండలం మావి నేల సర్పంచ్ చంద్రప్ప ఇలా.. చెప్పుకుంటూ పోతే ఒక్కొక్కరిది ఒక్కో దీనగాథ! సర్పంచులెవరో ముందే నిర్ణయించే వీడీసీ(విలేజ్డెవల ప్మెంట్కమిటీ)ల ప్రభావం ఉన్న నిజామాబాద్, నిర్మల్ లాంటి జిల్లాల్లోనూ, రాయ్సెంటర్ల ఎఫెక్ట్ఉన్న ఆదిలాబాద్జిల్లాలోనూ ఇదే పరిస్థితి! ఆదాయం ఎక్కువగా ఉండే గ్రామాల్లోనూ ఎన్నికలపై చర్చ జరగడం లేదు. గతంలో అప్పులపాలైన మాజీ సర్పంచులను, బిల్లుల కోసం నేటికీ తిరుగుతున్న వాళ్ల తిప్పలను చూసే చాలామందికి పంచాయతీ ఎన్నికలంటే ఏవగింపు కలిగిందనిఅందువల్లే ఎవరూ పోటీకి ఆసక్తి చూపడం లేదంటున్నారు. అందువల్లే గ్రామాల్లో సందడి కనిపించడం లేదని విశ్లేషకులు చెప్తున్నారు. ఇప్పటికే చాలా చోట్ల మాజీ సర్పంచులు ఈసారి ఎన్నికల బరి నుంచి వైదొలుగుతున్నట్లు ప్రకటిస్తున్నారు. పంచాయతీల్లో ఫండ్స్ లేకపోవడం, సర్పంచుల అధికారాలకు కత్తెర వేయడమే ఇందుకు కారణమని స్పష్టం చేస్తున్నారు. రాష్ట్రంలో 12,769 గ్రామ పంచాయతీలు ఉండగా.. అన్నిచోట్లా పల్లెప్రగతి పనులు చేపట్టాలని నాటి సర్కార్ ఆదేశించింది. కలెక్టర్లను రంగంలోకి దింపి, పనులను పరుగు పెట్టించింది. పనులు ప్రారంభించని సర్పంచులపై చర్యలు తీసుకుంటామని బెదిరించింది. దీంతో సర్పం చులు దొరికినకాడల్లా అప్పులు తెచ్చి అభివృద్ధి పనులు చేపట్టారు. ఈ క్రమంలో ఎప్పటికప్పుడు బిల్లులు చెల్లించాల్సిన గతప్రభుత్వం సర్పంచులకు వేల కోట్లలో బిల్లులు పెండింగ్పెడ్తూ వచ్చింది.ఎన్నికల ముందు కొంత మొత్తం క్లియర్ చేసినప్పటికీ, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చే నాటికి సర్పంచులకు ఏకంగా రూ.1,300 కోట్లకు పైగా బిల్లులు పెండింగ్పడ్డాయి. ప్రభుత్వం మారాక ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనులకు సంబంధించి దాదాపు రూ.750 కోట్ల బిల్లులు చెల్లించగా, మరో రూ.450 కోట్లు నేటికీ పెండింగ్లోనే ఉన్నట్లు సర్పంచులు చెప్తున్నారు. ఈ బిల్లుల కోసం ఇప్పటికీ ఆఫీసుల చుట్టూ చెప్పులరిగేలా తిరుగుతున్నారు. పంచాయతీలకు వచ్చే ఆదాయ మార్గాలన్నీ గత ప్రభుత్వం క్లోజ్ చేసింది. గ్రామాల్లోని గ్రానైట్, ఇసుక క్వారీలు, క్రషర్ల ద్వారా గతంలో పంచాయతీలకు వచ్చిన 25 శాతం సీనరేజీ నిధులను ఆపేసింది. రిజిస్ట్రేషన్ల శాఖ నుంచి పంచాయతీలకు వచ్చే 'ట్రాన్స్ఫర్ డ్యూటీ'ని ఎత్తివేస్తూ జీవో జారీ చేసింది. ఇక పంచాయతీలకు మాత్రమే దక్కాల్సిన ఉపాధి హామీ నిధులను దారి మళ్లించింది. దీనికి తోడు గ్రామాల్లో చెత్త ఎత్తడానికి, మొక్కలకు నీళ్లు పోయడానికి రూ.5 లక్షలు పెట్టి కొత్త ట్రాక్టర్, రూ.1.88 లక్షలు పెట్టి ట్రాక్టర్ ట్రాలీ, రూ.1.83 లక్షలు పెట్టి ట్యాంకర్ను నాటి సర్పంచుల చేత అప్పటి ప్రభుత్వం కొనిపించింది. వాటి నిర్వహణకు సైతం సర్పంచ్లు అష్టకష్టాలు పడ్డారుగత ప్రభుత్వం పదేండ్లలో స్థానిక సంస్థలకు రూ.10,170 కోట్ల స్టేట్ ఫైనాన్స్ కమిషన్ నిధులు కేటాయించింది. కానీ, అందులో కేవలం రూ. 5,988 కోట్లు విడుదల చేసి, మిగిలిన రూ. 4,182 కోట్లు దారి మళ్లించింది. ఇలా 42 శాతం నిధులు ఇవ్వకుండా పక్కదారి పట్టించడంతో పంచాయతీలు తీవ్ర ఆర్థిక సంక్షోభంలో పడ్డాయి.ఎన్నికల్లో ప్రజా సేవ చేయాలనే ఉత్సాహంతో పోటీ చేసి సర్పంచ్గా గెలుపొందా. సర్కార్ చెప్పిందని సొంత డబ్బులతో అభివృద్ధి పనులు చేసిన. కరోనా టైంలో ప్రాణాలు కూడా లెక్క చేయకుండా పనిచేశా. చేసిన పనులకు సంబంధించి నాకు ప్రభుత్వం నుంచి ఇంకా రూ. 60 లక్షలు రావాలి. చాలామంది సర్పంచ్ లు ఆస్తులు అమ్మి, భార్య పుస్తెలు తాకట్టు పెట్టి మరీ పనులు చేశారు. బిల్లులు రాక కొందరు సూసైడ్ చేసుకున్నారు. మళ్లా ఎన్నికలంటేనే వణుకుపుడుతున్నది. ప్రచారానికి కూడా మా దగ్గర పైసల్లేవ్. మేమే కాదు, ఎవరు కూడా పోటీకి ఇంట్రెస్ట్ చూపడం లేదు.

# సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగుల సమస్యను తీర్చాల్సిందే..

**మెదక్ :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లా పర్యటన సందర్భంగా సమగ్ర శిక్ష ఉద్యోగులను నిర్బంధించడం పట్ల మాజీ మంత్రి హరీష్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. ఎన్నికల సమయంలో తమకు ఇచ్చిన హామిని రేవంత్ రెడ్డి నిలబెట్టుకోవాలని డిమాండ్ చేస్తూ మెదక్ పట్టణంలో శాంతియుతంగా నిరసన తెలియజేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులను పోలీసుస్టేషన్ తరలించి, నిర్బంధించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. సమగ్ర శిక్ష ఉద్యోగుల టెంట్ల ముందు నుంచే వెళ్తున్న ముఖ్యమంత్రి.. టెంట్లు పీకేయడం కాదు, వారి సమస్యకు పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. 15 రోజులుగా ఆందోళన చేస్తున్న వారి ఆవేదన అర్థం చేసుకోవాలన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే చాయ్ తాగినంత సేపట్లో సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగుల సమస్యలు తీరుస్తామని, వారి ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేస్తామని హామీ ఇచ్చి, ఏడాది గడిచినా ఉలుకు లేదు, పలుకు లేదు అంటూ విమర్శలు



గుప్పించారు. అన్ని వర్గాలను మోసం చేస్తున్న విధంగానే సమగ్ర శిక్ష ఉద్యోగులను కూడా కాంగ్రెస్ పార్టీ నమ్మించి మోసం చేశారన్నారు. ఇప్పుడు రోడ్డెక్కి నిలదీస్తే అక్రమ నిర్బంధాలకు గురిచేస్తున్నారని... ఇది హేయమైన చర్య అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. నిర్బంధించిన సమగ్ర శిక్ష ఉద్యోగులను తక్షణం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో చెప్పినట్లుగా రెగ్యులరైజేషన్ సహా ఇతర హామీలను నిలబెట్టుకోవాలని బీఆర్ఎస్ పార్టీ పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని మాజీ మంత్రి హరీష్ రావు పోస్టు చేశారు.

**క్రిస్మస్ వేడుకల్లో...**

కాగా.. క్రిస్మస్ పర్వదినం సందర్భంగా సిద్ధిపేట జిల్లా సీఎస్ఐ చర్చిలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో మాజీ మంత్రి పాల్గొన్నారు. కులం ఏదైనా, మతం ఏదైనా, దేశం ఏదైనా అందరూ సమానులే అని అన్నారు. తోటివారిని ప్రేమించి, వారికి సహాయం చేయడంతోనే జన్మధన్యమవుతుందని ఏసు బోధనల సారాంశమని తెలిపారు. డిసెంబర్ మాసం వచ్చిందంటేనే ఏసుక్రీస్తు పుట్టిన నెల కావడంతో ఎనలేని ఉత్సాహం అందరిలో కనబడుతుందన్నారు. ఈ క్రిస్మస్ అందరికీ కూడా శాంతి, సౌభ్రాతృత్వం, సహనం, క్షమాగుణం, ఎదుటి వారి పట్ల జాలి, దయ కలిగి ఉండాలని కోరుకుంటున్నాట్లు తెలిపారు. ప్రపంచంలోనే అతి ఎక్కువ మంది జరుపుకునే పండుగ క్రిస్మస్ అని హరీష్ రావు తెలిపారు.

# అన్నిమతాలకు ప్రాధాన్యత పెంచిన ఘనత కేసీఆర్‌దే

**సూర్యాపేట :** యేసుక్రీస్తు బోధనలు అందరికీ ఆదర్శనీయమని.. అందరి ప్రార్థనలు ఫలించి ప్రశాంతంగా జీవించాలని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించు కొని సూర్యాపేట జిల్లా కేంద్రంలోని నిర్మల మాతా చర్చ్, సిల్వి సిలోయం చర్చ్, గ్రేస్ చర్చ్, మన్నా చర్చ్, సెయింట్ బాప్టిస్ట్ చర్చిలలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకలకు ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జగదీశ్ రెడ్డి మాట్లాడుతూ.. అన్ని మతాల ప్రధాన పండగలను అధికారికంగా నిర్వహిస్తూ వాటి ప్రాధాన్యత పెంచిన ఘనత కేసీఆర్‌దే అని స్పష్టం చేశారు. గత పదేండ్లుగా ఆయా మతాల ప్రధాన పండుగలను అధికారికంగా నిర్వహించుకుంటూ మరింత ఐక్యతను పెంచుకున్నామన్నారు. క్రిస్మస్, రంజాన్, దసరా పండుగలకు ప్రత్యేక విందులు,



దుస్తులు, సామాగ్రిని పంచుతూ గంగా, జమున, తహజీబ్‌లకు నిలయంగా తెలంగాణ సమాజాన్ని తయారు చేసిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. అన్ని మతాల ఆశీర్వాదాలు ప్రజలందరిపై ఉండి తెలంగాణ సమాజం మరింత అభివృద్ధి పథంలో నడవాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. ఈ వేడుకల్లో మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమల్ల అన్నపూర్ణ, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వై వెంకటేశ్వర్లు, జిల్లా గ్రంథాలయ సంస్థ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ గోపగాని వెంకట్ నారాయణ గౌడ్, నాయకులు నంద్యాల దయాకర్ రెడ్డి, ఉప్పల ఆనంద్, మారుపెద్ది శ్రీనివాస్ గౌడ్, నెమ్మది బిక్షం, జీడీ భిక్షం, తూడి నరసింహారావు, పూర్ణ శశికాంత్, తాహెర్ పాషా, బత్తుల జానీ, గండూరి కృపాకర్‌లతో పాటు ఆయా చర్చిల పాస్టర్లు, ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మైనార్టీ సోదరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## తమది పేదల ప్రభుత్వం

-మొదటిపేజీ తరువాయి

ఇందిరమ్మ ఇళ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకంలో దళితులు, గిరిజనులకు మేలు జరుగుతోందన్నారు. మెదక్ జిల్లా అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. పంట బోనస్ కూడా కర్షకులకు మా ప్రభుత్వం ఇస్తోందన్నారు. 21 వేల కోట్లు రుణమాఫీ చేసి పేద రైతులకు భరోసా ఇచ్చామన్నారు. మా ప్రభుత్వం పది కాలాల పాటు వర్ధిల్లాలని అన్నారు. మెదక్ జిల్లా అభివృద్ధి విషయంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని సీఎం తెలిపారు.ఏ అవసరం ఉన్న మంత్రులు దామోదర, కొండా సురే ఖ,దృష్టికి తీసుక రావాలని కోరారు. అందరికి మరోసారి హ్యాపీ క్రిస్మస్ అని సీఎం తెలిపారు. క్రిస్మస్ వేడుకల్లో సీఎం రేవంత్‌తో పాటు మంత్రులు పొంగులేటి, దామోదర రాజనర్సింహ, కొండా సురేఖ పాల్గొన్నారు.
వనదుర్గామాత ఆలయంలో...
కాగా.. మెదక్ పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుగా పాపన్నపేట మండలంలోని ఏడుపాయల వనదుర్గామాత అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో సీఎం ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారికి పట్టువస్త్రాలను సమర్పించారు. సీఎం వెంట మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, దామోదర రాజనర్సింహ, కొండా సురేఖ, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఎంపీ రఘునందన్ రావు తదితరులు వన దుర్గాదేవిని దర్శించుకున్నారు. ఈరోజు ఉదయం బేగంపేట విమానాశ్రయం నుంచి ప్రత్యేక హెలికాప్టర్‌లో మెదక్ చేరుకున్న సీఎం రేవంత్.. అక్కడ ఏడుపాయల వనదుర్గా భవాని ఆలయానికి చేరుకుని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ప్రాంగణంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం మెదక్ చర్చికి చేరుకున్నారు. అక్కడ చర్చి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన సీఎం రేవంత్ రెడ్డి.. ఆపై అక్కడ నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు.

## అంబేద్కర్ బతికినన్ని రోజులు ఆయన్ను కాంగ్రెస్ అవమానించింది



-మొదటిపేజీ తరువాయి

అంబేద్కర్‌తో నెహ్రూ రాజీనామా చేయించారని పేర్కొన్నారు.
1954 నుంచి 88 వరకు నెహ్రూ, ఇందిరాగాంధీ సహా 21 మందికి కాంగ్రెస్ భారతరత్న ఇచ్చిందని.. కానీ అంబేద్కర్‌ను ఎందుకు విస్మరించిందో సమాధానం చెప్పాలని కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు. పార్లమెంటు సెంట్రల్ హాల్‌లో అంబేద్కర్ ఫొటో కూడా ఎందుకు పెట్టలేదని ప్రశ్నించారు. అంబేద్కర్ ఆశయాలను అమలు చేస్తున్న పార్టీ బీజేపీ అని కిషన్ రెడ్డి తెలిపారు. అబద్ధాలతో ముందుకు వెళ్తున్న పార్టీ కాంగ్రెస్ అని విమర్శించారు. దేశ ప్రజల స్ఫూర్తి ప్రదాత వాజ్‌పేయీ అని.. భారత దేశ వైభవాన్ని, నైతిక విలువలకు ప్రపంచానికి చాటి చెప్పారని అన్నారు. ఆయన ఎప్పుడూ పదవులకు ఆశపడకుండా నిస్వార్థంగా పనిచేశారని చెప్పారు. ఒక్క ఓటుతో అధికారం కోల్పోయినా ప్రజా తీర్పు కోరి మళ్లీ అధికారంలోకి వచ్చారని గుర్తుచేశారు. మోదీ ప్రభుత్వం వాజ్‌పేయీ ఆశయాలను తూచా తప్పకుండా అమలు చేస్తుందని చెప్పారు. కుటుంబ రాజకీయాలకు కాంగ్రెస్ తీసుకొచ్చిందని మండిపడ్డారు. ఇంటింటికీ వెళ్లి కాంగ్రెస్ నిజస్వరూపాన్ని ప్రజలకు తెలియజేయాలని కార్యకర్తలకు కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు

## మహిళలను నమ్మించి మోసం చేసిన రేవంత్ రెడ్డి సర్కార్



**హైదరాబాద్ :** రేవంత్ రెడ్డి సర్కార్ మహిళలను నమ్మించి మోసం చేసిందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పాలనలో క్రిస్మస్ గిఫ్ట్, రంజాన్ తోఫా, బతుకమ్మ చీరల పంపిణీ ఎగిరిపోయాయని ఆమె ఎద్దేవా చేశారు. మెదక్ చర్చిని సందర్శించిన అనంతరం కవిత మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని ఎండగట్టారు. మహిళలకు నెలకు రూ. 2500 ఇస్తామని సీఎం ప్రకటిస్తారని మహిళలకు ఆశించారు. కళ్యాణ లక్ష్మీతో పాటు తులం బంగారం ఇస్తామని ప్రకటన చేస్తారని ఊహించారు. కానీ ప్రభుత్వం ఎటువంటి ఆలోచన చేయడం లేదు. రాష్ట్రంలోని ఒక్కో ఆడబిడ్డకు ప్రభుత్వం రూ. 30 వేలు బాకీ పడింది. 18 ఏళ్లు నిండిన ఆడపిల్లలకు స్కూటీ ఇవ్వలేదు. తక్షణమే స్కూటీల పంపిణీ కార్యక్రమాన్ని మొదలుపెట్టాలని కవిత డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 40 శాతం నేరాలు పెరిగాయి. నేరాల పెరుగుదల.. ప్రభుత్వం మహిళల పట్ల చూపిస్తున్న నిర్లక్ష్యానికి నిదర్శనం. మహిళలకు ఇచ్చిన హామీలను అమలు చేసే సోయి ప్రభుత్వానికి లేదు. మహిళలు చూస్తూ ఊరుకోబోరు.. కచ్చితంగా ప్రశ్నిస్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు బంధును ఎగ్గొట్టింది. తక్షణమే రైతు భరోసా పథకాన్ని అమలు చేయాలి. రైతు భరోసా కింద అర్హులను తగ్గించే ప్రయత్నం చేయవద్దు. కేంద్ర ప్రభుత్వపు నిబంధలను అమలు చేస్తే 30 శాతం రైతులకు కూడా రైతు భరోసా రాదని కవిత పేర్కొన్నారు. మొక్కజొన్నలు, కందులు, సోయాబీన్, పత్తి వంటి పంటలను మద్దతు ధరను పెంచుతామని ఇచ్చిన హామీ ఏమైంది..? ఏడాది కాలంగా ఏ ఒక్క పంటకు మద్దతు ధర ఇవ్వడం లేదు. చక్కెర ఫ్యాక్టరీలను ఎప్పుడు ఓపెన్ చేస్తారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా రేషన్ కార్డులు ఇవ్వలేదు. ఇంట్లో ఎంత మంది ఉంటే అంత మందికి రేషన్ బియ్యం పంపిణీ చేయాల్సిందే.
తక్షణమే రేషన్ కార్డులు మంజూరు చేయాలని కవిత డిమాండ్ చేశారు.
తెలంగాణకు తలమానికం మెదక్ చర్చి. బీఆర్ఎస్ పార్టీకి, కేసీఆర్‌కు క్రైస్తవులకు పేగుబంధం ఉంది. తెలంగాణ కోసం ప్రార్థన చేయని చర్చి లేదు. మత సహనానికి నిదర్శనం మెదక్. మెదక్ జిల్లాను కేసీఆర్ ఎంతో అభివృద్ధి చేశారు. కేసీఆర్ గోదావరి జలాలతో సింగూరును నింపారు. మెదక్‌కు నీళ్లు వచ్చే కాళేశ్వరం ప్యాకేజీ 19 పనులను ప్రభుత్వం నిలిపివేడయం దారుణం. కేసీఆర్‌పై కోపాన్ని మెదక్ ప్రజలపై తీర్చుకుంటే ఏమొస్తుంది..? కాళేశ్వరం ప్యాకేజీ 19 పనులను కొనసాగించాలి అని ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు.

# సంపాదకీయం

## అమెరికా బలహీన వ్యూహాలు!

ఆదివారం నాడు మధ్య ప్రాచ్యంలోని ఎర్ర సముద్రంలో అమెరికా నౌకాదళ యుద్ధ విమానం ఒకటి కూలిపోయింది. పొరపాటున దాన్ని తమ దళాలే కూల్చివేసినట్లు అమెరికా ప్రకటించగా, తామే కూల్చివేసినట్లు రాజధాని సనా నగరంతో సహా కీలకమైన ప్రాంతాలను అదుపులో ఉంచుకున్న హౌతీ సాయుధ దళం ప్రకటించింది. మరోవైపు హౌతీలు ప్రయోగించిన క్షిపణులను తమ రాడార్లు పసిగట్టలేకపోయాయని, ఫలితంగా కొద్ది మంది తమ పౌరులు గాయపడినట్లు ఇజ్రాయిల్ ప్రకటించింది. ఈ రెండు పరిణామాలు అమెరికా, ఇజ్రాయిల్ బలహీనతలను వెల్లడిం చాయి. గత కొద్ది రోజులుగా అమెరికా, ఇజ్రాయిల్ దళాలు ఎమెన్‌పై వైమానిక దాడులు జరుపుతున్నాయి. సిరియాలో బాత్ పార్టీ నేత అసద్ సర్కార్ కూలిపోయిన తరువాత ఈ పరిణామం చోటు చేసుకుంది. హౌతీలకు బదులు వారి వెనుక ఉన్న ఇరాన్ సంగతే చూడాలంటూ ఇజ్రాయిల్ గూఢచార సంస్థ మొసాద్ అధిపతి డేవిడ్ బర్నెయా తమ నేతలకు సూచించాడు. దీన్ని బట్టి ఇరాన్‌పై దాడికి పూనుకున్నట్లు అనుమానాలు వ్యక్తమౌతున్నాయి. గత ఏడాది కాలంగా ఎమెన్ కేంద్రంగా పని చేస్తున్న హౌతీలు జరుపుతున్న దాడుల తీరుతెన్నులను చూస్తే వారిని అణచివేయటం అంతతేలిక కాదని నిపుణలు చెబుతున్నారు. వారు ఇజ్రాయిల్ రాజధాని టెల్‌అవీవ్ మీద ప్రయోగించిన క్షిపణులు రెండు వేల కిలో మీటర్లు ప్రయాణించి భారీ నష్టం కలిగించాయి. లెబనాన్ కేంద్రంగా పని చేస్తున్న హిజబుల్లా కంటే వీరు శక్తివంతులని తేలింది. ఈ పూర్వరంగంలో ఒకేసారి ఇరాన్–ఎమెన్ మీద దాడులకు దిగితే రాగల పరిణామాలు, పర్యవసానాల గురించి అమెరికా కూటమి మల్లగుల్లాలు పడుతున్నట్లు చెప్పవచ్చు. మధ్యప్రాచ్య పరిణా మాలు ఏ మలుపు తిరిగేదీ ఇంకా స్పష్టంగా తెలియటం లేదు. ఎర్రసముద్ర తీరం ఒకవైపు, మరోవైపు అరేబియా సముద్రం సరిహద్దులుగా కీలక ప్రాంతంలో ఉన్న పశ్చిమాసియాలోని ఎమెన్ తొలుత బ్రిటన్ తరువాత అమెరికా సామ్రాజ్యవాదుల కుట్రకు బలైంది. అంతర్యుద్ధం తరువాత ఉత్తర, దక్షిణ ఎమెన్‌లు 1990లో విలీనమైన తరువాత తిరిగి అంతర్యుద్ధం ప్రారంభమైంది. ప్రస్తుతం వివిధ దేశాల మద్దతు ఉన్న పక్షాల ఆధీనంలో ఎమెన్ ఉంది. ప్రభుత్వ ఆధీనంలో మెజారిటీ ప్రాంతం ఉన్నప్పటికీ దానిలో ఎక్కువ భాగం ఎడారి, తరువాత ఇరాన్ మద్దతు ఉన్న హౌతీలు, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ మద్దతున్న సాయుధులు, పరిమిత ప్రాంతంలో అల్‌ఖైదా, మరో రెండు సాయుధ శక్తుల ఆధీనంలో రెండు ప్రాంతాలు ఉన్నాయి. మధ్యధరా సముద్రం నుంచి సూయజ్ కాలువ ద్వారా ఎర్ర సముద్రం ఏడెన్ సంధి దగ్గర అరేబియా సముద్రం కలుస్తాయి. నౌకా రవాణాకు కీలకమైన ఈ ప్రాంతాన్ని ఆనుకొని ఎమెన్ రాజధాని సనాతో సహా కీలకమైన ప్రాంతాలు హౌతీల చేతుల్లో ఉన్నాయి. ఇటీవలి వరకు వీరిని వ్యతిరేకించే ప్రభుత్వ దళాలకు సౌదీ అరేబియా మద్దతు ఇచ్చింది. గతంలో దక్షిణ ఎమెన్ ప్రాంతానికి సౌదీ రక్షితదారుగా ఉంది. తరువాత చైనా మధ్యవర్తిత్వంలో ఇరాన్–సౌదీ అరేబియా ఒక ఒప్పందానికి వచ్చిన తరువాత సౌదీ అరేబియా జోక్యం నిలిచిపోయింది. పాలస్తీనాకు గట్టి మద్దతుదారుగా ఉన్న హౌతీల ఆధీనంలోని ఎమెన్ ఇటీవలి కాలంలో ఇజ్రాయిల్ దుశ్చర్యలను అడ్డుకుంటున్నది. ఎర్ర సముద్ర ప్రాంతంలో పాలస్తీనాకు వ్యతిరేకంగా ఇజ్రాయిల్‌కు వచ్చే, మద్దతు ఇచ్చే దేశాల నౌకలను అడ్డుకోవటం ద్వారా ఒత్తిడి తెస్తున్నది. ఈ కారణంగానే సూయజ్ కాలువ లేకముందు మన దేశానికి వచ్చే నౌకలు ఆఫ్రికా ఖండంలోని గుడ్‌హోప్ అగ్రాన్ని చుట్టి వచ్చినట్లుగా ఇప్పుడు కూడా అనేక దేశాల నౌకలు చుట్టుతిరిగి వస్తున్నాయి. ఈ కారణంగానే మధ్య ధరా, ఎర్ర సముద్రాల్లో తిష్టవేసిన అమెరికా మిలిటరీ ఎమెన్‌పై దాడులకు పాల్పడుతున్నది. తమపై జరుపుతున్న క్షిపణి దాడులకు ప్రతిగా ఇజ్రాయిల్ కూడా దాడులకు దిగింది. తొలిసారిగా రాజధాని సనా నగరం మీద బాంబులు కురిపించింది. ఇరాన్‌పై ఎంత బలమైన దాడులు జరిపామో అదే విధంగా ఎమెన్‌పై కూడా చేసి తీరుతామని ఇజ్రాయిల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు ఆదివారం నాడు ప్రకటించాడు. హౌతీలు ప్రయోగించిన క్షిపణులతో ఇజ్రాయిల్ పౌరులు వణికిపోయారు. ఎందుకంటే చీమ చిటుక్కుమన్నా తమపైకి వచ్చే ప్రతి క్షిపణిని మధ్యలోనే కూల్చివేసే సామర్థ్యం తమకుందని చెబుతున్న వారు శనివారం రాత్రి రాజధాని టెల్‌అవీవ్‌పై జరిగిన దాడిని పసిగట్టలేకపోయినట్లు స్వయంగా అంగీకరించారు. కేవలం పదహారు మంది గాయపడ్డారని మాత్రమే చెబుతున్నప్పటికీ అంతకంటే ఎక్కువే నష్టం జరిగినట్లు వార్తలు వచ్చాయి. గురువారం నాడు కూడా క్షిపణి దాడిని సూచిస్తూ దేశంలోని అనేక ప్రాంతాల్లో సైరన్లు మోగించారు. జరిగిన నష్టాన్ని యంత్రాంగం మూసిపెడుతున్నది. టెహరాన్ మద్దతుదారులపై ఎందుకు ఏకంగా ఇరాన్‌పైనే దాడులకు దిగాలని ఇజ్రాయిల్ యుద్ధ దురహంకారులు రంకెలు వేస్తున్నారు. యుద్ధ కాబినెట్ సమావేశం తరువాత నెతన్యాహు మాట్లాడుతూ హౌతీలపై దాడుల్లో తాము ఒంటరి కాదని, గత ఏడాదిగా అమెరికా, బ్రిటన్ దళాలు కూడా ఉన్నాయని చెప్పాడు. కాస్త సమయం తీసుకున్నప్పటికీ గాజాలోని హమాస్, లెబనాన్‌లోని హిజబుల్లా మాదిరి దెబ్బతీస్తామని అన్నాడు. 2023 అక్టోబరు ఏడున గాజాలో మారణకాండ ప్రారంభమైన నాటి నుంచి హౌతీలు దాడులు చేస్తున్నారు. ఇప్పటి వరకు 200 క్షిపణులు, 170డ్రోన్లు ప్రయోగించినట్లు చెబుతున్నారు. ఎర్ర సముద్రంలోకి రాకుండా వంద వాణిజ్య నౌకల మీద కూడా దాడులు చేశారు. ఇదిలా ఉండగా ఇరాన్ మీద కొనసాగిస్తున్న తప్పుడు ప్రచారంలో భాగంగా ఆ దేశం అణ్వాయుధాల తయారీకి పూనుకున్నదని మరోసారి అమెరికా ఆరోపించింది. సిరియాలో తాము మద్దతు ఇస్తున్న అసద్ ప్రభుత్వం కూలిపోయినప్పటికీ ప్రతిఘటన కొనసాగించాల్సిందేనని ఇరాన్ భావిస్తున్నది. ప్రతిఘటించే దేశాల కూటమి కుప్పకూలిపోయినట్లు ఎవరైనా భావిస్తే పొరపాటని అధినేత అయాతుల్లా అలీ ఖమేనీ చెప్పాడు. లెబనాన్‌లో హిజబుల్లా సాయుధ సంస్థ మీద ఇజ్రాయిల్ దాడులు చేస్తున్నప్పటికీ ఇప్పటికీ సజీవంగానే ఉందన్నాడు. ఇజ్రాయిల్‌ను వ్యతిరేకించే సిరియాలో ప్రభుత్వం పతనమై నూతన శక్తులు అధికారానికి వచ్చాయి. వాటి వైఖరి, ఆచరణ ఎలా ఉంటుందో చూడాల్సి ఉంది. ఈలోగా కొంత మంది పశ్చిమదేశాల వారు చైనా- ఇరాన్ సంబంధాల గురించి మాట్లాడుతున్నారు. ఇరాన్ బలహీన పడినందున ఇప్పటి మాదిరి చైనా దానికి మద్దతుగా ఉండకపోవచ్చని, పశ్చిమదేశాల మార్కెట్‌ను వదులు కొనేందుకు సిద్ధపడదంటూ కొందరు, ఇరాన్‌తో సంబంధాలను చూపి పశ్చిమదేశాలతో ఒప్పందాలు చేసుకోవచ్చన్న విపరీత వ్యాఖ్యానాలు కూడా చేశారు. రెండు దేశాలూ అమెరికా, ఇతర పశ్చిమ దేశాల సామ్రాజ్యవాదుల దాడులు, ఆర్థిక ఆంక్షలకు గురవుతున్నాయి, వాణిజ్య పోరును ఎదుర్కొంటున్నాయి. సామ్రాజ్యవాద వ్యతిరేకత అన్న అంశమే వారి మధ్య బంధం పెరగటానికి కారణం. పాతిక సంవత్సరాల సహకార ఒప్పందం రెండు దేశాల మధ్య 2021లో కుదిరింది. ఉప్పు నిప్పుగా ఉన్న ఇరాన్–సౌదీ మధ్య సయోధ్య కుదిర్చి ప్రపంచాన్ని ఆశ్చర్యపరచింది. తాత్కాలికంగా మధ్య ప్రాచ్యంలో ఇరాన్ బలహీనపడినంత మాత్రాన దాన్ని వదలివేసే అవకాశాలు లేవని చైనా తీరుతెన్నులను చూసినపుడు అర్ధమవుతుంది. మరింత పటిష్టపరుచుకోవటం, ఆ ప్రాంతంలో అమెరికా, దాని తొత్తు దేశాలను ఎదుర్కోవటం ఎలా అన్న అంశం రానున్న రోజుల్లో కచ్చితంగా ప్రాధాన్యత సంతరించుకుంటుంది. దీనిలో భాగంగానే బ్రిక్స్, షాంఘై సహకార సంస్థలోకి ఇరాన్‌కు షీ జిన్‌పింగ్ ఆహ్వానం పలికాడు. సిరియాలో అసద్ ప్రభుత్వం కూలిపోయినంత మాత్రాన అక్కడ అధికారానికి వచ్చిన శక్తులు అమెరికా ఒళ్లో వాలి పోతాయని, ఇజ్రాయిల్‌కు దాసోహమంటాయని చెప్పలేము. తొలుత అక్కడ ఒక స్థిరమైన ప్రభుత్వం ఏర్పడాలి. ఆ తరువాతే దాని బాట ఎటు అన్నది స్పష్టం అవుతుంది. అమెరికా అనుకూల దేశంగా ఉన్న సౌదీ అరేబియా నాటకీయ పరిణామాల మధ్య దాన్ని ధిక్కరించి రష్యాకు దగ్గరైంది. చైనా అధినేత షీ జిన్‌పింగ్‌ను ఆహ్వానించి తాము అమెరికాతో అంటకాగేది లేదన్న సందేశమిచ్చింది. చైనా చొరవతో చిరకాల ప్రత్యర్థిగా ఉన్న ఇరాన్‌తో సయోధ్య కుదుర్చుకుంది. ఇది మధ్య ప్రాచ్యంలో చైనా చొరవలో ఒక మైలురాయి, అమెరికాకు ప్రత్యక్షంగా కనిపిస్తున్న ఎదురుదెబ్బ. అమెరికా ఆర్థిక ఆంక్షలు, రాజకీయ ఒంటరితనం నుంచి ఇరాన్ కొంత మేర బయటపడింది. చైనాను దెబ్బ తీసేందుకు అమెరికా నాయకత్వంలోని పశ్చిమదేశాలు నిరంతరం ప్రయత్నిస్తున్న పూర్వరంగంలో ప్రతి ప్రాంతంలోనూ వాటిని ప్రతిఘటించే శక్తిగా చైనా ముందుకు వస్తోందని ఇటీవలి అనేక పరిణామాలు స్పష్టం చేస్తున్నాయి. డోనాల్డ్ ట్రంప్ రెచ్చగొట్టే చర్యలతో చైనా–ఇరాన్–రష్యా మరింత దగ్గరవుతాయి. ట్రంప్ తన యంత్రాంగంలోకి ఎంచుకున్న వ్యక్తుల తీరుతెన్నులను చూసినపుడు అసలే కోతి ఆపైన కల్లుతాగింది అన్నట్లుగా వారి చర్యలుంటాయని వేరే చెప్పనవసరం లేదు.

# ప్రతిజ్ఞా పాలనలో అనన్యసామాన్యుడు




భారత స్వాతంత్ర్య సంగ్రామంలో అసువులు బాసిన వారెందరో... అయితే అమరవీరుడు ఉద్ధం సింగ్ ఆత్మార్పణం ఒక ప్రత్యేకం. కళ్ళముందే అగణిత ప్రాణాలను కిరాతకంగా తుపాకీ గుళ్ళకు బలి చేసిన శ్వేతజాతి అధికారిని హతమార్చి పగ తీర్చుకున్న సందర్భం. దేశ చరిత్రలో చెరిగి పోలేని దేశభక్తికి పరాకాష్టగా నిలిచిన ముఖ్యఘట్టం. జలియన్ వాలా బాగ్ మారణ కాండలో ప్రాణాలతో బయట పడిన యువకుడు తాను చేసిన ప్రతిజ్ఞను నెరవేర్చడానికి, పగ తీర్చుకోవడానికి ఏళ్ళ తరబడి నిరీక్షించి, లక్ష్య సాధనలో దేశాన్ని వదిలి, విదేశానికి శ్రమకోర్చి వెళ్ళి, సమయం కోసం వేచి ఉండి, నరరూప రాక్షసుడైన డయ్యర్‌ను హత మార్చి, ఉరి తాడును ముద్దాడిన దేశం గర్వించదగ్గ అమరుడు ఉద్దమ్ సింగ్ సాహసోపేత నేపథ్యం అనన్య సామాన్యం, అపూర్వం, అసమానం. ఈ చారిత్రక నేపథ్యం గురించి తెలుసు కోవాలంటే వంద ఏళ్లు వెనకకు వెళ్లాల్సిందే. బెంగాల్ నానాటికీ పెచ్చరిల్లుతున్న విప్లవోద్యమం, భారత ప్రజల్లో నానాటికీ రగులు తున్న అసంతృప్తి (ముఖ్యంగా బాంబే మిల్ వర్కర్స్ లో), మొద లైన సంఘటనలను దృష్టిలో ఉంచుకుని బ్రిటిష్ ప్రభుత్వం 1918లో ఆంగ్లేయ న్యాయమూర్తి యైన సిడ్నీ రౌలట్ ఆధ్వర్యంలో ఒక కమిటీని ఏర్పాటు చేసింది. దీనినే రౌలట్ కమిటీ అంటారు. రౌలట్ కమిటీ ప్రతిపాదనను అనుసరించి ర బ్రిటీష్ ప్రభుత్వం 1915లో ఏర్పాటు చేయబడ్డ భారతీయ రక్షణ చట్టానికి అదనంగా రౌలట్ చట్టాన్ని ప్రతిపాదించింది. ఈ చట్టం అణిచి వేయడానికి వైస్రాయ్ లకు విశేష అధికారాలని కట్ట బెట్టారు. ప్రెస్ నోళ్ళను కట్టేయడానికీ, విచారణ లేకుండా రాజకీయ నాయకులను నిర్బంధించడం, తిరుగుబాటుదారునిగా అనుమానితులైన వ్యక్తులను వారంటు లేకుండా అరెస్టు చేయడం మొదలైన నిరంకుశమైన అధికారాలు ఇందులో ఉన్నాయి. ఈ చట్టం పై దేశంలో సర్వత్రా ఆగ్రహావేశాలు వ్యక్త మయ్యాయి. జలియన్ వాలాబాగ్ దురంతం భారత స్వాతంత్ర్య సంగ్రామ సమయంలో జరిగిన అత్యంత దురదృష్టమైన సంఘటన. 1919, ఏప్రిల్ 13న పంజాబ్ రాష్ట్రంలోని అమృత్సర్ లోగల స్వర్ణ దేవాలయం పక్కనే ఉన్న జలియన్ వాలాబాగ్ తోటలో దాదాపు 20 వేలమంది ప్రజలు సమావేశ మైనారు. అది వైశాఖ మాసం, సిక్కులకు ఆధ్యాత్మిక నూతన సంవత్సరం. వారు అక్కడ సమావేశ మవడానికి ముఖ్య కారణం, ప్రముఖ నేతలు ఆంగ్లేయ పాలనకు వ్యతిరేకిస్తూ చేస్తున్న ఉపన్యాసాలను వినడం, అనేక విమర్శలకు గురైన రౌలట్ చట్టం క్రింద సత్యపాల్, సైపుద్దీన్ కిచ్లూలను అక్రమంగా నిర్భందించడాన్ని వ్యతిరేకించడం ఏప్రిల్ 13, 1919 న బ్రిటీష్ సైని కులు జనరల్ డయ్యర్ సారథ్యంలో ఈ తోటలో సమావేశమైన నిరాయుధులైన స్త్రీ, పురుషులు, పిల్లలపైన విచక్షణా రహితంగా కాల్పులు జరిపారు. ఈ కాల్పులు పది నిమిషాలపాటు కొనసాగాయి. ఇరుకైన సందుల కారణంగా వాహ లోపలికి రాలేక పోయాయి. జలియన్ వాలా బాగ్ (పార్కు) అన్ని ప్రక్కలా ఇండ్లతోను, పెద్ద భవనాల తోను చుట్టబడి ఉంది. ఉన్న కొద్దిపాటి ఇరుకైన సందుల దారుల్లో చాలావాటికి తాళాలు వేసి ఉన్నాయి. కాల్పుల కారణం వందలమంది మరణించారు. 1650 రౌండ్లు కాల్పులు జరిగాయి. అప్పటి ఆంగ్ల ప్రభుత్వ లెక్కల ప్రకారం 379 (337 పురుషులు, 41 మంది మహిళలు, 6 వారాల పసికందు) మరణించారు. కానీ ఇతర గణాంకాల ప్రకారం అక్కడ 1000 కి పైగా మరణించారు. 2000 మందికి పైగా గాయ పడ్డారు. అక్కడ స్మారక చిహ్నంపైన వ్రాసిన సమాచారం ప్రకారం అక్కడి బావిలోంచి 120 శవాలను నగరంలో కర్ఫ్యూ ఉన్నందున గాయపడిన వారిని ఆసుపత్రులకు తీసికొని వెళ్ళడం సాధ్యం కాలేదు. పంజాబ్ అమృత్ సర్ లోని 1919 ఏప్రిల్ 13 మైన జలియన్ భాగ్ లో చాలా శాంతియుతంగా వేల మంది సామాన్య పౌరులు సమావేశం పోలీసులతో చుట్టు ముట్టి విచ్చలవిడిగా కాల్పులు జరిపి వేల మంది మరణానికి కారణం అయ్యాడు జనరల్ డైయర్. షేర్ సింగ్ (ఉధం సింగ్) 1899 డిసెంబర్ 26 న పంజాబ్ లో సంగ్రూర్ జిల్లా సునం అనే గ్రామం లో కాంబోజి సిక్ కుటుంబంలో జన్మించారు. తండ్రి తెహల్ సింగ్ పొరుగు గ్రామమైన ఉపాల్ లో జమ్ము రైల్వే క్రాసింగ్ కాపలా దారుగా జీవనం సాగించేవారు. ఉద్ధం సింగ్ తల్లి 1901లో తండ్రి 1లో చనిపోయారు. షేర్ సింగ్ (ఉధం సింగ్ ) వారి తల్లి తండ్రులు చనిపోయాక అన్న ముక్తాసింగ్‌తో కలిసి అమృత్ సర్ లో సెంట్రల్ ఖల్సా అనాథ ఆశ్రమంలో చేరారు. అక్కడ సిక్కులకి మతపరమైన దీక్ష చేసి అక్కడ వారి చేత ఉద్ధం సింగ్ అనే పేరుని స్వీకరించారు. మెట్రిక్యు లేషన్ చదువు 1918లో పూర్తి చేసి 1919లో ఆ అనాథ ఆశ్రమం నుండి బయటకి వచ్చాడు. జలియన్ వాలా బాగ్ సంఘట నలో యువకుడైన సింగ్ కూడా ఉన్నాడు. అమానుష దాడి తన కళ్ళ ముందే జరగడంతో హత్యాకాండకు సూత్రధారి అయిన డైయరు, జెనరల్ మైకెల్ ఒడ్వాయర్ ను హత మార్చడానికి ప్రతీకారాన్ని తీర్చు కోవటానికి ప్రతిన బూనాడు. భగత్ సింగ్ విప్లవ భావాలకి ఆకర్షితుడై 1927న భగత్ సింగ్ ఆదేశాల మేరకు విదేశాలనుండి తుపాకులు తెస్తు పోలీసులకు దొరికి 1931 వరకు జైలు జీవితం గడిపాడు. విప్లవ వీరుడు భగత్ సింగ్ ను ఉరి తీయడం సింగ్ ను కలచి వేసింది. జైలు నుండి విడుదల అయిన తరువాత చదువు పేరుతో పేరు మార్చుకుని, పోలీసుల నిఘా నుండి తప్పించు కుని కాశ్మీర్, జర్మనీ మీదగా లండన్ చేరాడు. డైయ్యర్ ని హత్య చేయడానికి పగబట్టి 9 సంవత్సరాలు ఎదురు చూసి 21 సంవత్స రాల తరువాత మార్చ్ 1940 మార్చి 13 న లండన్ కాక్స్ టన్ హాల్ లో డయర్ ని అందరు చూస్తుండ గానే తుపాకీతో కాల్చి హత్య చేసి ప్రతీకారం తీర్చుకుని పోలీసులకి స్వచ్ఛందంగా పట్టుబడి తను చంపిన కారణాన్ని నిర్భ యంగా చెప్పాడు. దీంతో జూన్ 4, 1940 న, ఓల్డ్ బెయిలీలోని సెంట్రల్ క్రిమినల్ కోర్టులో, జస్టిస్ అట్కిన్సన్ మరణశిక్ష విధించాడు. జూలై 31, 1940 న, ఉధమ్ సింగ్ ను లండన్ లోని ,పెంటన్ విల్లే జైలులో ఉరి తీశారు.

# సునామీలపై అవగాహన ఆవశ్యకత



సరిగ్గా 20 ఏళ్ల కిందట భయంకరమైన అలలు లక్షల మందిని పొట్టన పెట్టుకున్నాయి. 2004 డిసెంబరు 26న ఇండొనేసియాలోని సుమత్రా తీరంలో ఒక్కసారిగా భారీ కుదుపు. 9.3 తీవ్రతతో హిందూ మహా సముద్ర గర్భంలో వచ్చిన భూకంపం ప్రళయాన్ని తలపించింది. దాని ఉద్ధృతితో ఒక్కసారిగా విరుచుకు పడిన సునామీ పెను విషాదాన్ని మిగిల్చింది. ఆ భూకంపం ధాటికి 23 వేల 'హిరోషిమా' తరహా అణుబాంబులు పేలినంత శక్తి విడుదలైనట్లు శాస్త్రవేత్తలు గుర్తించారంటే అది ఎంత తీవ్రమైనదో అర్థం చేసుకోవచ్చు. భూకంప కేంద్రం నుంచి సముద్రంలో మొదలైన రాకాసి అలలు సునామీలా దూసుకొచ్చి... భారత్ సహా 14 దేశాల్లో భారీ ప్రాణ, ఆస్తి నష్టాన్ని మిగిల్చాయి. సునామీలు అరుదుగా సంభవిస్తాయి. వస్తే మాత్రం మానవాళికి అమితంగా నష్టం చేకూరుస్తాయి. క్షణాల్లో ప్రాణాలను కలర్ లిస్తాయి. ఊరూవాడ మొత్తాన్ని ఏకం చేస్తాయి. భారీగా ప్రాణనష్టం, ఆస్తినష్టానికి కారణ భూతాలు అవుతాయి. క్రీ.పూ. 426 ఆరంభంలో గ్రీకు చరిత్ర కారుడు తుసైదిదేస్ తన పుస్తకం పెలిపొంనేసియన్ యుద్ధ చరిత్రలో సునామి కలుగచేసే కారణముల గురించి చర్చించి, అవి భూకంపం వల్లే సంభవిస్తాయని చెప్పాడు. ప్రపంచ వ్యాప్తంగా వందేళ్లలో 58 సునామీలు సంభవించాయి. రెండున్నర లక్షల మంది మృత్యువాత పడ్డారు. 2004లో వచ్చిన సునామీతో సుమారు 2,40,000 మంది వరకు అసువులు బాసారు. మరో 48,000 మంది కనిపించకుండా పోయిన విషయం విదితమే. ఈ సునామీ 14దేశాల వారిని ప్రభావితం చేసింది. అంతకు ముందు 1960 మేలోనూ, 1945 నవంబర్ లోనూ సునామీలు సంభవించాయి. జపాన్ కు చెందిన గోహి అనే రైతు 1985లో సముద్రం వెనక్కి వెళ్లడాన్ని గుర్తించాడు. శబ్ద తరంగాల్లో మార్పును గమనించాడు. దీంతో సునామీ రాబోతుందని గుర్తించాడు. ప్రజలకు హెచ్చరిక చేయడానికి తన వరిపొలం మొత్తాన్ని తగుల బెట్టాడు. ఈ మంటల ద్వారా ప్రజలు రానున్న ఉపద్రవాన్ని గుర్తిస్తారని భావించి రైతు ప్రజల ప్రాణ రక్షణకు పూనుకున్నాడు. ఇలా ఆయన ప్రేరణతో 'వరల్డ్ సునామ్ అవేర్నెస్ వచ్చింది. అప్పటి వరకు సునామీ పై ముందస్తు సమాచారం అందించే కేంద్రం ప్రపంచ దేశాల్లో ఎక్కడా లేదు. దీంతో భారత ప్రభుత్వం కూడా తేరుకుని సునామీ హెచ్చరిక కేంద్రం ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఆ మేరకు అప్పటికే ఇంకాయిస్ ద్వారా మహా సముద్ర సమాచార సేవలు అందుతుండడంతో దీనికి అనుబంధం గానే సునామీ హెచ్చరిక కేంద్రం నెలకొల్పింది. 2005 నుంచి 2007 వరకు ఆపరేషన్ ప్రక్రియ కొనసాగింది. 2007లో పూర్తి స్థాయిలో "ఇండియన్ సునామీ ఎర్లీ వార్నింగ్ సిస్టం" కేంద్రంగా అవతరించింది. మత్స్యకారులకు ఉపయోగకర సేవల కోసం హైదరాబాద్ లో 1999లో ప్రగతినగర్ సమీపంలో పొటెన్షియల్ ఫిషింగ్ జోన్ ఎఎఫెడ్) గా ఇంకాయిస్ ఆవిర్భవించింది. సునామీకి ముందు మొదట సముద్రంలో భూమి కంపిస్తుంది. అలా భూప్రకంపనలు జరిగిన 5-6 నిమిషాలకు ఇంకాయిస్ కు సమాచారం అందుతుంది. సముద్ర భూభాగంలో అమర్చిన సిస్మో మీటర్ల ఆధారంగా శాటిలైట్ ద్వారా భూకంపనలు జరిగిన సమాచారం ఇంకాయిస్ కు చేరుతుంది. ఆ తర్వాత భూకంపం ప్రభావంతో సునామీ ఉత్పన్నమయ్యే అవకాశం ఉందా? లేదా? అనే దానిపై దృష్టి సారిస్తారు. సముద్ర జలాలకు కొద్ది కి.మీ దూరంలో ఏర్పాటుచేసిన 'సునామీ బోయ్ నెట్వర్క్' పరికరాల ఆధారంగా కెరటాల ఎత్తు, వాయు దిశను పరిశీలించి సునామీని గుర్తిస్తారు. సునామీ అన్న పదం జపనీస్ భాషకు చెందింది. హార్బర్ కెరటం అని దీని అర్థం. సునామీలు ఏర్పడినప్పుడు రాకాసి అలలు100 అడుగుల ఎత్తు వరకు వెళతాయి. పసిఫిక్ మహా సముద్రంలో రింగ్ ఆఫ్ ఫైర్ కారణంగానే 80 శాతానికి పైగా సునామీలు సంభవిస్తున్నాయి. సునామీ అలలు గంటకి 805 కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తాయి. ఒక జెట్ విమానం స్పీడ్ ఇది సమానం. ప్రపంచంలో జపాన్ తర్వాత అమెరికాలోని హవాయి, అలస్కా, వాషింగ్టన్, ఒరెగాన్, కాలిఫోర్నియాకు సునామీ ముప్పు ఎక్కువ. అందులో హవాయి దీవులకి ఉన్న ముప్పు మరెక్కడా లేదు. ప్రతీ ఏడాది అక్కడ సునామీ సంభవిస్తుంది. ప్రతీ ఏడేళ్లకి తీవ్రమైన సునామీ ముంచేస్తుంది. హిందూ మహాసముద్రంతో అనుబంధంగా ఉన్న 28 దేశాలకు సునామీ హెచ్చరికలు మన హైదరాబాద్ నుంచే వెళ్తుంటాయని చాలా మందికి తెలియని విషయం. సముద్రాల్లో ఏర్పడే భూప్రకంపనల నుంచి సునామీ రాక.. సముద్రపు అలల ఎత్తు.. వేగం.. వాటి తీవ్రత ఏమేర ఉంటుందో నిమిషాల్లో భారత్ తో పాటు ఆయా దేశాలకు చేరవేసే 'విజ్ఞాన వాహిని' భాగ్యనగర సొంతమనే విషయం గర్వకారణం. నగర కీర్తి కెరటంగా 'ఇంకాయిస్' (భారత జాతీయ మహా సముద్ర సమాచార సేవా కేంద్రం) పరిఢవిల్లుతోంది. ప్రపంచంలో మూడు దేశాల్లో సునామీ హెచ్చరిక కేంద్రాలు ఉంటే అందులో హైదరాబాద్ లోని ఇంకాయిస్ ఒకటి. మిగతా రెండు ఇండోనేషియా, ఆస్ట్రేలియా దేశాల్లో ఉన్నాయి. సముద్రంలో చేపలు ఎక్కువగా లభ్యమయ్యే ప్రాంతాలను గుర్తించి వారికి చేరవేసే కేంద్రంగా మాత్రమే ఉండేది. ఆ తర్వాత కొద్ది కాలానికి "ఓషియన్ స్టేట్ పోర్కాస్ట్ సేవలను" ప్రారంభించింది. సముద్ర భాగంలో వాయు దిశ, అలల వేగం, వాటి ఎత్తు, ఉష్ణోగ్రత వివరాలను అందించే సేవలకు అంకురార్పణ చేసింది. సునామీ, సముద్ర విపత్తులపై ఇంకాయిస్ విస్తృతమైన అవగాహన కల్పిస్తోంది. ముఖ్యంగా తీర ప్రాంతాల్లో సునామీ మాక్ డ్రిల్స్ నిర్వహిస్తున్నారు. సునామీ వచ్చే సమయంలో సంకేతాలు ఏవిధంగా ఉంటాయి, ప్రకృతి పరంగా జరిగే మార్పులు, ప్రమాదం నుంచి బయట పడేందుకు అనుసరించాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తోంది. ఆయా ఆధునిక పరికరాల సునామీ రాకను గుర్తించడమే కాకుండా తీరాన్ని ఎంత సమయంలో చేరుకుంటుంది. ఎంత ఎత్తులో కెరటాలు వస్తాయి, దాని తీవ్రత ఏమేర ఉంటుందో ఇంకాయిస్ అంచనా వేస్తుంది. అలా సేకరించిన సమాచారాన్ని జిల్లా స్థాయిలో ఉండే డిస్ట్రిక్ ఎమర్జెన్సీ సెంటర్లు, రాష్ట్ర స్థాయిలో ఉండే ఎస్‌ఈఓసీ (స్టేట్ ఎమర్జెన్సీ ఆపరేషన్ సెంటర్), జాతీయ స్థాయిలో ఉండే ఎన్ డీ ఎంపి (నేషనల్ డిజాస్టర్ మేనేజ్మెంట్ అథారిటీ), ఎంహెచ్‌ఎ (మినిస్ట్రీ ఆఫ్ హోం సైన్సెస్) లకు వెబ్సైట్, మెయిల్, ఎస్ఎంఎస్ ల ద్వారా కేవలం పది నిమిషాల లోపే చేరవేస్తుంది. మూడు స్థాయిల్లో ఇంకాయిన్ సమాచారం అందిస్తుంది. వార్నింగ్, అలర్ట్ వాచ్ స్థాయిల్లో సందేశం పంపుతుంది.

# క్రైస్తవ మందిరాలలో క్రిస్మస్ వేడుకలలో పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు





**అగ్నిధార న్యూస్ మంథని :** మంథని పట్టణములో క్రిస్మస్ పండుగ సందర్భంగా ఎరుకలగూడెం బేతేలు గాస్పెల్ ప్రేయర్ మినిస్ట్రీస్ చర్చి , సియేను ప్రార్థన మందిరం లో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని క్రిస్టియన్ సోదరులతో కేక్ కట్ చేసిన రాష్ట్ర ఐటి ,పరిశ్రమల , శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు.మంథని మున్సిపల్లో క్రైస్తవ మందిరాలలో క్రిస్మస్ పర్వదినం సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలో పాల్గొని కేక్ కట్ చేసి క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసిన రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఏ మతస్థులు వారి దైవాలను, గురువులను పూజిస్తారని ఎవరు ఎవరిని పూజించిన అందరూ చెప్పేది ఒకటే అందరూ పాటించేది ఒకటే ఓర్పు సహనం అదేవిధంగా పదిమందికి మేలు చేయాలని ప్రతి ఒక్కరి పట్ల ఓపికతో ఉండాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రధానంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం త్వరలో ప్రారంభించబోతున్నామని క్రైస్తవులు నిరుపేద కుటుంబాలకు చెందిన వారందరికీ కూడా ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.

అగ్నిధారన్యూస్ మందమర్రి: మందమర్రి జనరల్ మేనేజర్ కార్యాలయంలోని జి.ఎం ఛాంబర్ లో జి.ఎం జి.దేవేందర్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన సమావేశంలో..సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకల లో భాగంగా కొత్తగూడెం లోని ప్రకాశం స్టేడియం లో ఏర్పాటుచేసిన సెంట్రల్ ఫంక్షన్ లో సింగరేణి వ్యాప్తంగా నిర్వహించిన స్పెషల్ క్యాంపెయిన్ 4.0- 2024 లో మందమర్రి ఏరియాకు 4 వ బెస్ట్ ఏరియాగా అవార్డు గెలుపొందడం జరిగింది, ఈ అవార్డును మందమర్రి ఏరియా తరపున . (శ్రీధర్ సివిల్ డిపార్ట్ మెంట్ ), రూలింగ్ ట్రోఫీ ను చైర్మన్ %డ% మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ బలరాం చేతుల మీదుగా అందుకున్నారు.ఈ సందర్భంగా మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ జి.దేవేందర్ అధికారుల,ఉద్యోగుల పనితనాన్ని ప్రశంసిస్తూ అభినందించారు. అధికారులు ఉద్యోగులు ఇదేవిధంగా తమ ప్రతిభను కనబరుస్తూ మందమర్రి ఏరియాకు నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించాలని కోరారు.

# యువజన నాయకులకు శుభాకాంక్షలు



**అగ్ని ధార న్యూస్. మందమర్రి మండలం డిసెంబర్ 25. :** చెన్నూరు నియోజకవర్గం యువజన కాంగ్రెస్ ఎన్నికలలో గెలుపొందిన అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలియజేసిన యువ కెరటం,యువజన నాయకుడు పెద్దపెల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ. సాధ్యం కాని పని అంటూ ఏమీ లేదు అని,యువత రాజకీయం వైపు అడుగులు వేయాలని యువత చేతిలోనే భారతదేశ అభివృద్ధి సాధ్యమవుతుందని తెలియజేశారు. చెన్నూరు యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులుగా జలం పల్లి సృజన్, మందమర్రి మండల యువజన ఉపాధ్యక్షులుగా మాయా తిరుపతి యాదవ్,మందమర్రి మండల యువజన కార్యదర్శిగా బియ్యపు రవి కిరణ్, లకు అభినందనలు తెలుపుతూ.. యువతకు ఆదర్శంగా ఉండాలని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ సూచించారు. చెన్నూరు నియోజకవర్గం యువజన కాంగ్రెస్ ఎన్నికలలో గెలుపొందిన అభ్యర్థులు మాపై నమ్మకంతో మాకు ఈ అవకాశం కల్పించిన యువతకి చెన్నూరు. ఎమ్మెల్యే గడ్డం వివేక్ , పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ ,కృతజ్ఞతలు తెలియజేస్తూ.. మాకు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ ,కాంగ్రెస్ పార్టీకి పేరు ప్రతిష్టలు తేవడానికి మా వంతు సహాయం చేస్తామని తెలియజేశారు.

# నేత్రదానం.. మహా పుణ్యకార్యం..!



**అగ్నిధార న్యూస్ కమన్ పూర్ :** నేత్రదానం మహా పుణ్యకార్యమని సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి సీహెచ్.లింగమూర్తి కమాన్పూర్ లైన్స్ క్లబ్ అధ్యక్షుడు సానా రామకృష్ణారెడ్డి అన్నారు. కమాన్పూర్ మండల కేంద్రానికి చెందిన ఓరుగంటి రాజమ్మ (ఛత్రపతి శివాజీ యువసేన అధ్యక్షులు జంగపల్లి సతీష్ గారి )అమ్మమ్మ ఇటీవల మృతి చెందగా, సదాశయ ఫౌండేషన్, లైన్స్ క్లబ్ ఆఫ్ కమాన్పూర్ ఆధ్వర్యంలో ఆమె నేత్రాలను కుటుంబ సభ్యులు దానం చేసి మరో ఇద్దరు అంధులకు చూపును ప్రసాధించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని బుధవారం వారి స్వగృహంలో సంస్మరణ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా నేత్ర, అవయవ, శరీర దానంపై లింగమూర్తి అవగాహన కల్పించారు. నేత్రదాత కూతురు జంగంపల్లి లక్ష్మి మనుమడు సతీష్ లావణ్య రజిత బుచ్చిబాబు అనూష సతీష్లను అభినందించి, అభినందన పత్రాన్ని అందజేశారు.లైన్స్ క్లబ్ ఆఫ్ కమాన్పూర్ కార్యదర్శి నల్లవెల్లి శంకర్ సభ్యులు మచ్చగిరి రాము, ఛత్రపతి శివాజీ యూత్ వ్యవస్థాపక అధ్యక్షులు జంగపల్లి శ్రీనివాస్ మరియు గ్రామస్తులు కుల బంధువులు పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు . లైన్స్ క్లబ్ ఆఫ్ కమాన్పూర్ కోశాధికారి డాక్టర్ విజయకుమార్ సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్ గౌరవ సలహాదారు నూకా రమేష్ తదితరులు అభినందించారు

# జహీరాబాద్ ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు..

## ఎమ్మెల్యే మాణిక్ రావులి ..

అగ్ని ధార న్యూస్ (సంగారెడ్డి) జిల్లా జహీరాబోదరీమణులకు ఎమ్మెల్యే మాణిక్ రావు క్రిస్మస్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు, క్రిస్మస్ పర్వదిన సందర్భంగా సెంట్రల్ చర్చ్ లో ప్రత్యేక ప్రార్థన లో ఉమ్మడి మెదక్ జిల్లా డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్ , బి అర్ ఎస్ పార్టీ నాయకులతో కలిసి క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు, అక్కడే జహీరాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చంద్రశేఖర్ తో కలిసి కొనింటి మానిక్ రావు పాల్గొన్నారు.... అనంతరం వారు మాట్లాడుతూ ప్రేమా భావాన్ని, సేవాతత ్పరతను , క్షమా గుణాన్నీ బోధించిన క్రీస్తు జన్మదినం క్రైస్తవులకు అత్యంత సంతోషకరమైన రోజు అని పేర్కొన్నారు. ఈ పర్వదినం సందర్భంగా కుటుంబ సమేతంగా సుఖసంతోషాలతో క్రిస్మస్ వేడుక జరుపుకోవాలని ఆకాంక్షించారు. యేసు క్రీస్తు దీవెనలు ప్రతి ఒక్కరికీ లభించాలని, అందరూ సంతోషంగా జీవించాలని కోరారు....ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ టీ ఎస్ ఐ డి సి చైర్మెన్ తన్వీర్, జహీరాబాద్ మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, ఝురాసంఘం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం, మోగుడంపల్లి మండల పార్టీ అధ్యక్షులు సంజీవ్ రెడ్డి,సీనియర్ నాయకులు నామ రవికిరణ్,మాజీట్టణ అధ్యక్షులు యాకూబ్,మాజి కేతకి సంగమేశ్వర ఆలయ చైర్మన్ నర్సింహ గౌడ్,మాజి సర్పంచులు చిన్న రెడ్డి జగదీష్,యువ నాయకులు అశోక్ రెడ్డి,రాజ రమేష్ ,దీపక్ ,శశి,నాగన్న,సందీప్,జలీల్,అలి,నరేష్ రెడ్డి,సందీప్ నిఖిల్,

నియోజకవర్గ బంజారా నాయకులు మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు హీరు రాథోడ్, మాజి ఎంపీటీసీ ప్రేమ్ సింగ్,

# పెరియార్ ఆశయాలను కొనసాగించాలి



## ఎన్టిపిసి సమతా సైనిక దళ్ నాయకులు

**అగ్ని ధార న్యూస్,( రామగుండం):** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి,మనువాదుల గుండెల్లో తుపాకీ తూటా, సంఘసంస్కర్త పెరియార్ ఇవి రామస్వామి ఆశయాలను కొనసాగించాలని సమతా సైనిక దళ్ ఎన్ టి పి సి నాయకులు అన్నారు. ఈ మేరకు వారు బుధవారం నాడు సుమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్ ఆదేశాల మేరకు రామగుండం మూడవ డివిజన్ అన్నపూర్ణ కాలనీలో పెరియార్ 51 వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు పెరియార్ ఇ, వి, రామస్వామి చిత్రపటానికి పూలమాల వేసి ఘనమైన నివాళి అర్పించి మాట్లాడారు. దేశంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ప్రజలకు గౌరవం లేకుండా కులం, మతం పేరుతో ఏళ్ల నుంచి అసమానతలకు కారణమైన మనువాద వ్యవస్థపై ఆత్మగౌరవ పోరాటం చేసిన వ్యక్తి రామస్వామి అన్నారు. బహుజన సమాజాన్ని కులాల పేరుతో విడదీసి, ఆత్మగౌరవం లేకుండా అవమాన పరిచిన మనువాదుల గుండెల్లో తుపాకీ తూటగా మారిన గొప్ప సంఘసంస్కర్త పెరియార్ రామస్వామి అని కొనియాడారు. పేదలకు ఆత్మగౌరవం దక్కినప్పుడే సమాజంలో అసమానతలు తొలగి అందరికీ సమాన హక్కులు ఉంటాయని చెప్పిన పెరియార్ రామస్వామి నేటి సమాజానికి ఆదర్శం అన్నారు. ప్రతీ ఒక్కరు పెరియార్ మార్గంలో నడిచి ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సమతా సైనిక దళ్ ఎన్టిపిసి పట్టణ కమిటీ సభ్యులు చీమల ఆనంద్, మాదరవేణి మధు, దుర్గం వెంకట నరసయ్య, జిమ్మిడి అశోక్, చందనగిరి శివప్రసాద్, జిమ్మిడి శాంతి కుమార్, ఆత్రం హరీష్ తదితరులు పాల్గొన్నారు

# మల్లన్న పట్నాలు- బోనాల కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు



**అగ్నిధార న్యూస్ మంథని :** పెద్దపల్లి జిల్లా మంథని మండల పరిధిలోని లక్కేపూర్ గ్రామంలోనీ ఎరువ చందు గృహంలో సదానందం వారి ఉమ్మడి కుటుంబంలో జరుగుతున్న మల్లన్న పట్నాలు , బోనాల కార్యక్రమంలో రాష్ట్ర ఐటీ , పరిశ్రమలు , శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు పాల్గొన్నారు.అనంతరం మంత్రి శ్రీధర్ బాబునీ సదానందం కుటుంబ సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు.

# సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి



**అగ్నిధారా న్యూస్మహమ్మదాబాద్ :** జిల్లా కేంద్రంలోని టీటీడీ కల్యాణ మండపం దగ్గర సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులు మరియు కేజీబీవీ ఉద్యోగులు గత కొన్ని రోజులుగా చేస్తున్న సమ్మెకు మద్దతుగా బుధవారం మహమ్మదాబాద్ పిఆర్టియు మండల శాఖ మద్దతు తెలిసింది. ఈ సందర్భంగా పి ఆర్ టి యు అధ్యక్షులు బి.భీంరెడ్డి మాట్లాడుతూ సర్వ శిక్ష అభియాన్ కేజీబీవీ ఉద్యోగస్తులను వారికి పే స్కేల్ వర్తింప చేసే విధంగా చూడాలని వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని పనికి తగ్గ వేతనాన్ని చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వీరి సమస్యను టిఆర్టియు జిల్లా నాయకులతో కలిసి రాష్ట్ర నాయకత్వానికి చేరే విధంగా కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో మహ్మదాబాద్ మండల పి ఆర్ టి యు ప్రధాన కార్యదర్శి పుట్టి శ్రీనివాస్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఖాదర్ పి ఆర్ టి యు సీనియర్ నాయకులు బసయ్య జిల్లా జెఏసి చైర్మన్ శ్రీనివాసులు మహమ్మదాబాద్ మండల సిఆర్పిలు వెంకటేష్ గౌడ్, భరత్ కుమార్, సుధాకర్, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# శాంతికి మారుపేరు ఏసుక్రీస్తు





## ఘనంగా ...క్రిస్మస్ వేడుకలు

**అగ్ని ధార న్యూస్ మందమర్రి డిసెంబర్ 25.:** శాంతి,కరుణకు మారుపేరు ఏసుక్రీస్తు అని,మాజీ ప్రభుత్వ విప్పు నల్లాల ఓదెలు పేర్కొన్నారు. మంగళవారం రాత్రి పెతస్థ మినిస్ట్రీస్ చర్చి లో ..జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న, ఓదెలు మాట్లాడుతూ... ప్రపంచం శాంతి సౌభాగ్యాలతో ఉండాలంటే, యేసయ్య ద్వారా.. సాధ్యపడుతుందని పేర్కొన్నారు.క్రైస్త క్రైస్తవ సోదరీ సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.ప్రతి ఒక్కరూ యేసు దయవల్ల ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని,యేసయ్య నో ప్రార్థిస్తున్నారని పేర్కొన్నారు.పేదవారి పట్ల దయ చూపే దేవుడు యేసయ్య అని పేర్కొన్నారు.అనంతరం చర్చి ఫాదర్ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ...ఏసు క్రీస్తు దయవల్ల ఈరోజు మనం అంత సుఖ సంతోషాలతో ఉంటున్నామని పేర్కొన్నారు.ఎక్కడైతే కష్టం బాధలు అశాంతి ఉంటుందో అక్కడ ఏసుక్రీస్తు ప్రత్యక్షమై వాటిని తొలగిస్తాడని పేర్కొన్నారు. ఏసుక్రీస్తు నమ్ముకున్న వారికి ఎప్పుడు సుఖసంతోషాలే ఉంటాయని వారికి కష్టాలే రావనీ సూచించారు. ప్రతినిత్యం చర్చికి వెళ్లి ప్రార్థన చేయడం వల్ల, మనకు మానసిక శక్తి పెరుగుతుందని ఆసక్తితో మనం ఏదైనా సాధించవచ్చు అని సూచించారు.యేసు అంటేనే ప్రజలకు పెద్ద దిక్కు అని కొనియాడారు. ప్రపంచమంతా క్రిస్మస్ ఘనంగా జరుపుకుంటురని,యేసు చూపిన బాటలో నడుస్తూ.. ఉంటున్నాయని సూచించారు.ఈ సందర్భంగా..చర్చి నిర్వాహకులు ఓదెలను ఘనంగా సన్మానించి, జ్ఞాపకం చేశారు. అదేవిధంగా మందమర్రి పట్టణ వ్యాప్తంగా చర్చిలలో ఉదయం నుండి, సాయంత్రం వరకు చర్చి ఫాదర్ లు,మరియు ప్రజలు ఘనంగా ప్రార్థన నిర్వహించారు.ఎక్కడ చూసినా..చర్చలలో సందడి వాతావరణం నెలకొంది.ఒకరికొకరు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుకుంటూ, ఆనందంగా గడిపారు. స్టేషన్ రోడ్ లోని చర్చిలో ఫాదర్ జాన్ ప్రత్యేక ప్రాధాన్ నిర్వహించారు.ఒకటవ జోన్ లోని చర్చిలో ఫాదర్ కొత్త సంవత్సర క్యాలెండర్లను విడుదల చేశారు .అనంతరం ప్రత్యేక ప్రార్థన నిర్వహించారు.ఈ కార్యక్రమంలో స్థానికులు,తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువతీ యువకులకు జాబ్ మేళ

తలకొండపల్లి మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** : ఈనెల 28 సోమవారం 29 మంగళవారం నాడు సమయం ఉదయం 10:30 నిమిషాలకు ఎం ఎస్ ఎం ఈ లో రుణాలకు మరియు అప్టై రెండు రోజుల శిక్షణ కార్యక్రమంగౌరవ నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి కల్వకుర్తి శాసన సభ్యులు కసిరెడ్డి నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో కల్వకుర్తి నియోజక వర్గంలోని యువతి యువకులకు ఎం ఎస్ ఎం ఈ రుణాలు వాటి కొరకు దరఖాస్తు చేయు ప్రక్రియ పై రెండు రోజులు 28/10/2024 29/10/2024 వరకు తేజ కన్వెన్షన్ గగ్గలపల్లి, నాగర్కర్నూల్ (కల్వకుర్తి నుండి నాగర్ కర్నూల్ దగ్గరలో) నందు శిక్షణ కార్యక్రమం నిర్వహించుచున్నారు . కావున ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా డా.మల్లు రవి ఎంపీ కశిరెడ్డి రెడ్డి నారాయణ రెడ్డి ఎంఎల్ఏ కల్వకుర్తి ,అడిషనల్ కలెక్టర్ సీతారామారావు బి.సహదేవ్ డి ఆర్ డి ఓ ఓబులేషు పాల్గొంటారు.అన్నారు.స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కెనరా బ్యాంక్, యూనియన్ బ్యాంక్, గ్రామీణ బ్యాంక్, డిసిసిబి బ్యాంక్ అధికారులు పాల్గొంటారు.మరియు కేంద్ర ప్రభుత్వ ఎం ఎస్ ఎం ఈ పథకాలకు సంబంధించిన వివిధ శాఖల అధికారులు పాల్గొని వివిధ అంశాల పై శిక్షణ ఇస్తారు. కనుక ప్రతి మండలం నుంచి కేవలం 50 నుంచి 60 మందిని మాత్రమే అవకాశం ఉంటుంది కనుక ఆసక్తి ఉన్న తలకొండపల్లి మండల నిరుద్యోగ యువతీ యువకులు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్న. ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగ పరుచుకగలరని మనవి చేశారు.

# జహీరాబాద్ ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు..



ఎమ్మెల్యే మాణిక్ రావులి ..

**అగ్ని ధార న్యూస్ (సంగారెడ్డి)** జిల్లా జహీరాబాద్ డివిజన్ డిసెంబర్ 25 బుధవారం,జహీరాబాద్ నియోజకవ్గ ప్రజలకు, క్రైస్తవ సోదర, సోదరీమణులకు ఎమ్మెల్యే మాణిక్ రావు క్రిస్మస్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు,

క్రిస్మస్ పర్వదిన సందర్భంగా సెంట్రల్ చర్చ్ లో ప్రత్యేక ప్రార్థన లో ఉమ్మడి మెదక్ జిల్లా డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్ , బి అర్ ఎస్ పార్టీ నాయకులతో కలిసి క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు, అక్కడే జహీరాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చంద్రశేఖర్ తో కలిసి కొనింటి మానిక్ రావు పాల్గొన్నారు.... అనంతరం వారు మాట్లాడుతూ

ప్రేమా భావాన్ని, సేవాతత్పరతను , క్షమా గుణాన్నీ బోధించిన క్రీస్తు జన్మదినం క్రైస్తవులకు అత్యంత సంతోషకరమైన రోజు అని పేర్కొన్నారు. ఈ పర్వదినం సందర్భంగా కుటుంబ సమేతంగా సుఖసంతోషాలతో క్రిస్మస్ వేడుక జరుపుకోవాలని ఆకాంక్షించారు. యేసు క్రీస్తు దీవెనలు ప్రతి ఒక్కరికీ లభించాలని, అందరూ సంతోషంగా జీవించాలని కోరారు....ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ టీ ఎస్ ఐ డి సి చైర్మన్ తన్వీర్, జహీరాబాద్ మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, ఝరాసంఘం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం, మొగుడంపల్లి మండల పార్టీ అధ్యక్షులు సంజీవ్ రెడ్డి,సీనియర్ నాయకులు నామ రవికిరణ్,మాజి పట్టణ అధ్యక్షులు యాకూబ్,మాజి కేతకి సంగమేశ్వర ఆలయ చైర్మన్ నర్సింహ గౌడ్,మాజి సర్పంచులు చిన్న రెడ్డి జగదీష్,యువ నాయకులు అశోక్ రెడ్డి,రాజ రమేష్ ,దీపక్ ,శశి,నాగన్న,సందీప్,జలీల్,అలి,నరేష్ రెడ్డి,సందీప్ నిఖిల్, నియోజకవర్గ బంజారా నాయకులు మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు హీరు రాథోడ్, మాజి ఎంపీటీసీ ప్రేమ్ సింగ్, మోహన్ రాథోడ్ , బానోత్ భీమ్ర ,రాథోడ్ భిమ్ రావ్ ,విజయ్ రాథోడ్,పాల్గొన్నారు,

## ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కల్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కుల పంపిణీ



**అగ్నిధారన్యూస్ గోదావరిఖని** : అంతార్గం మండలం సంబంధించిన ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బుధవారం రోజున వివిధ గ్రామాలకు చెందిన 9 మంది కళ్యాణ లక్ష్మి మరియు షాది ముభారఖ్ లబ్ధిదారులకు రూ. 9లక్షల 10,44 విలువ గల చెక్కులను ఎమ్మార్వో రవీందర్ తోకలిసి పంపిణీ చేసిన రామగుండం నియోజకవర్గం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పాలకుర్తి మండలం సంబంధించి 2వ సారి కల్యాణ లక్ష్మి %ఊ% షాది ముబారక్ చెక్కులను పంపిణి చేయడం జరుగుతుందని అలాగే కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి గా రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే 6 గ్యారంటీలను దశల వారిగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత విద్యుత్,ఆరోగ్య శ్రీ 10 లక్షలు, 500/- గ్యాస్, ఇవ్వడం జరుగుతుందని అన్నారు.బిఆర్ఎస్ నాయకులు రైతు రుణమాఫీ జరగలేదని, రైతుబంధు ఇవ్వలేదని కేటీఆర్ పిలుపు ఇవ్వడంతో, ఆయన తాబేదారులు అక్కడక్కడ ధర్నాలు చేశారని. ధర్నాలు చేసే "ముందు ఒక్కసారి ఆలోచించాలని, గత పది సంవత్సరాల కాలంలో బిఆర్ఎస్ ప్రభుత్వం రెండుసార్లు రైతు రుణమాఫీ చేస్తామని, మోసం చేసిన విషయాన్ని గుర్తు చేసుకోవాలన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన పది నెలల కాలంలోనే 70 శాతం పైగా రైతులకు రుణమాఫీ చేశామని,గతంలో వారి ప్రభుత్వ హయంలో రైస్ మిల్లర్లతో కుమ్మక్కై క్వింటాలకు 10 నుండి 20 కిలోల వడ్ల కటింగ్ చేసిన బిఆర్ఎస్ నాయకులు ఏ ముఖం పెట్టుకొని రైతుల గురించి మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ మాట ఇచ్చి, మోసం చేసి, పారిపోయే పార్టీ కాదని, ఇచ్చిన మాట ప్రకారం రైతులందరికీ రుణమాఫీ చేస్తామని, రైతు భరోసాను అందిస్తామని, సన్న వడ్లకు ఈ సీజన్ నుండే ? 500 రూపాయల బోనస్ చెల్లిస్తామని స్పష్టం చేశారు. బిఆర్ఎస్ పార్టీ అంటేనే అబద్ధాల పార్టీ అని ఎదవ చేశారు.ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు ఆంతర్గం మండల తహసీల్దార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# ఘనంగా క్రిస్మస్ వేడుకలు చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు

ఎమ్మెల్యే కసి రెడ్డి నారాయణ రెడ్డి



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** : కల్వకుర్తి నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రంలో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కసిరెడ్డినారాయణరెడ్డి,కల్వకుర్తి , వెల్దండ,మరియు మార్చా ల చర్చి లో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రార్థనలు చేశారు. అంబరాన్ని అంటిన క్రిస్మస్ వేడుకలు ప్రత్యేక ప్రార్థనలు ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ, చర్చిలో భక్తులకు బిషప్ సందేశం ఏసు నామస్మరణ తో మారుమోగిన గుణదల,చర్చిల్లో సందడి వాతావరణం కనిపించింది అని ఏసు క్రీస్తు దీవెనలు ఎల్లపుడు ఉండాలని ఆయన కోరారు. మిరుమిట్లు గొలిపే విద్యుత్ కాంతుల్లో చర్చిలు వెలిగిపోతున్నాయి. అని ప్రత్యేక ప్రార్థనలు, ఆరాధనలతో నేడు చర్చిలో ఎంతో గొప్పగా చిన్నారులు శాంతాక్లాజ్ వేషధారణలతో ఆకట్టుకుంటున్నారు.అన్నారు.

అర్ధరాత్రి నుంచే ప్రార్థనలు ప్రారంభించారు. ఏసుజన్మవృత్తాంతాన్ని తెలిపేలా భారీ సెట్టింగులతో చర్చిలు కళకళలాడుతున్నాయి. ఫాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు చేసి విశ్వాసులకు ఆశీస్సులు అందజేస్తున్నారు. చర్చి ఆనవాయితీ ప్రకారం శిలువను ఉరేగింపుగా తీసుకువచ్చి ప్రతిష్ఠించారు. పాస్టర్ భక్తులకు దైవవాక్య సందేశం ఇచ్చారు. చిన్నారులకు వినోదం అంచెలంచెలుగా విస్తరించింది. ఈ కార్యక్రమంలో, మున్సిపల్ చైర్మన్ ఎ డ్మసత్యం,మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు విజయ్ కుమార్ రెడ్డి,పట్టణ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి,సింగల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్,మోతిలాల్ నాయక్,సంజీవ్ యాదవ్,మాజీ సర్పంచ్ సుదర్శన్ రెడ్డి, పడ కంటి వెంకటేష్,మీర్యల శ్రీనివాస్ రెడ్డి, పడ కంటి వెంకటేష్,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జాలి, దయ, క్షమాగుణం మానవాళికి బోధించిన ఏసుక్రీస్తు



**అగ్నిదారన్యూస్ గోదావరిఖని** : జాలి, దయ, క్షమాగుణం మానవాళికి బోధించిన మహనీయులు ఏసుక్రీస్తు అని రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. క్రీస్మస్ సందర్భంగా గోదావరిఖని పట్టణంలోని కల్వరి చర్చి, గౌతమినగర్ గ్లోరియస్ చర్చి లో ప్రార్దనలో పాల్గొన్న చందర్ క్రైస్తవులకు క్రీస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఈ క్రిస్మస్ మనందరికీ శాంతిని, సౌభ్రాతృత్వాన్ని, సహనాన్ని, క్షమాగుణాన్ని నేర్పుతుందన్నారు. ఎదుటివారి పట్ల జాలి, దయ, క్షమాగుణం కలిగి ఉండాలని ఏసుక్రీస్తు ప్రబోధించారన్నారు. తోటివారిని ప్రేమించండి, తోటి వారికి ఉపకారం చేయండి, పది మందికి సహాయం చేసినపుడే నీ జన్మ ధన్యమవుతుందని,దేశంలో క్రిస్టమస్ పండుగను రాష్ట్ర పండుగగా జరిపిన ఒకే ఒక్క ముఖ్యమంత్రి తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ అని క్రిస్మస్ తెల్లవారి బాక్సింగ్ డే రోజు కూడా సెలవుగా ప్రకటించింది కేసీఆర్ అన్నారు. బతుకమ్మ పండుగకు హిందువులు, రంజాన్ పండుగకు ముస్లింలు, క్రిస్మస్ పండుగకు క్రైస్తవులు కొత్త బట్టలను కేసీఆర్ పదేళ్లపాటుఅందించారన్నారు. క్రిస్మస్ పండుగ మీ అందరి జీవితాల్లో ఆనందోత్సాహాలు వెల్లివిరియాలని, మీ కోరికలు, కలలన్నీ నిజం కావాలని ఆకాంక్షిస్తున్నామని తెలిపారు. ఏసుప్రభువు చెప్పిన విషయాలన్నింటినీ మనం జీవితంలో ఆచరించాలన్నారు. ఈ కార్యక్రమం లో జిమ్మిబాబు పాస్టర్స్ మరియు క్రైస్తవ మతస్తులు తదితరులు పాల్గొన్నారు


## ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కల్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కుల పంపిణీ



**అగ్నిధారన్యూస్ గోదావరిఖని** : అంతార్గం మండలం సంబంధించిన ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బుధవారం రోజున వివిధ గ్రామాలకు చెందిన 9 మంది కళ్యాణ లక్ష్మి మరియు షాది ముభారఖ్ లబ్ధిదారులకు రూ. 9లక్షల 10,44 విలువ గల చెక్కులను ఎమ్మార్వో రవీందర్ తోకలిసి పంపిణీ చేసిన రామగుండం నియోజకవర్గం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పాలకుర్తి మండలం సంబంధించి 2వ సారి కల్యాణ లక్ష్మి %ఊ% షాది ముబారక్ చెక్కులను పంపిణి చేయడం జరుగుతుందని అలాగే కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి గా రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే 6 గ్యారంటీలను దశల వారిగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత విద్యుత్,ఆరోగ్య శ్రీ 10 లక్షలు, 500/- గ్యాస్, ఇవ్వడం జరుగుతుందని అన్నారు.బిఆర్ఎస్ నాయకులు రైతు రుణమాఫీ జరగలేదని, రైతుబంధు ఇవ్వలేదని కేటీఆర్ పిలుపు ఇవ్వడంతో, ఆయన తాబేదారులు అక్కడక్కడ ధర్నాలు చేశారని. ధర్నాలు చేసే "ముందు ఒక్కసారి ఆలోచించాలని, గత పది సంవత్సరాల కాలంలో బిఆర్ఎస్ ప్రభుత్వం రెండుసార్లు రైతు రుణమాఫీ చేస్తామని, మోసం చేసిన విషయాన్ని గుర్తు చేసుకోవాలన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన పది నెలల కాలంలోనే 70 శాతం పైగా రైతులకు రుణమాఫీ చేశామని,గతంలో వారి ప్రభుత్వ హయంలో రైస్ మిల్లర్లతో కుమ్మక్కై క్వింటాలకు 10 నుండి 20 కిలోల వడ్ల కటింగ్ చేసిన బిఆర్ఎస్ నాయకులు ఏ ముఖం పెట్టుకొని రైతుల గురించి మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ మాట ఇచ్చి, మోసం చేసి, పారిపోయే పార్టీ కాదని, ఇచ్చిన మాట ప్రకారం రైతులందరికీ రుణమాఫీ చేస్తామని, రైతు భరోసాను అందిస్తామని, సన్న వడ్లకు ఈ సీజన్ నుండే ? 500 రూపాయల బోనస్ చెల్లిస్తామని స్పష్టం చేశారు. బిఆర్ఎస్ పార్టీ అంటేనే అబద్ధాల పార్టీ అని ఎదవ చేశారు.ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు ఆంతర్గం మండల తహసీల్దార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


# రామగుండం నియోజకవర్గంలో అటల్ బిహారీ వాజపేయి జన్మదిన వేడుకలు

**అగ్నిధారన్యూస్ గోదావరిఖని** : భారతరత్న మాజీ ప్రధానమంత్రి భారతీయ జనతా పార్టీ మార్గదర్శకులు స్వర్గీయ అటల్ బిహారీ వాజ్ పేయ్ శత జయంతి(సూపరిపాలన దినోత్సవం)సందర్భంగా రామగుండం నియోజకవర్గ పరిధిలో ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాజీ కార్పొరేటర్ పిడుగు కృష్ణ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రామగుండం నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ కందుల సంధ్యారాణి వాజపేయి వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు పండ్ల పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సంధ్యారాణి మాట్లాడుతూ... వాజ్ పేయ్ భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ సభ్యులలో ఒకరైన వారు భారతీయ జనసంఘ్ లో పండిత్ దీందయాల్ ఉపాధ్యాయ మరియు శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ లాంటి వారి స్ఫూర్తితో క్రియాశీలకంగా పని చేసి ఉత్తమ పార్లమెంటీరియన్ గా, కవిగా మరియు అజాత శత్రువుగా పార్లమెంట్ లో మన్ననలు పొందిన వ్యక్తి అని అన్నారు.కేవలం ఇద్దరు పార్లమెంట్ సభ్యులతో ప్రారంభమైన బీజేపీని తన యొక్క ఆలోచన విధానానము తో నేడు ప్రపంచంలో బలియమైన పార్టీ గా తయారుచేసారని,భారత ప్రధాన మంత్రిగా తనదైన ముద్ర వేసి ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చి ప్రపంచంలో భారతదేశంని అగ్రగమిగా చేయడంలో వారి కృషిని స్మరించుకోవాల్సిన సందర్భమని ,వారు ప్రధాన మంత్రిగా వున్నా సమయంలో పొక్రాన్ అణు పరీక్షలు నిర్వహించి శత్రు దేశాలకు హెచ్చరికలు చేసిన వాజ్ పేయ్ అని నాడు వారి హయంలో గ్రామీణ సడక్ యోజన కింద దేశం మొత్తం గ్రామీణప్రాంతాలలో గ్రామ గ్రామానికి రోడ్లు వేయించిన ఘనత వారిదని అన్నారు.సమాచార వ్యవస్థను పటిష్ట పరిచి నేడు వాడుతున్న సెల్ ఫోన్ విప్లవాన్ని తీసుకు వచ్చారని.వృద్దులకు పెన్షన్ పథకాన్ని ప్రవేశపెట్టి అండగా నిలిచారని వాల్మీకి ఆవాస్ యోజన పథకం ద్వారా లక్షల మందికి స్వంత ఇల్లు నిర్మించిన ఘనత వాజ్పేయ్ అని,నాడు వారు ప్రవేశపెట్టిన సంస్కరణలు నేడు దేశాభివృద్ధికి దోహదం చేస్తున్నాయని వాజ్పేయ్ స్ఫూర్తి గా నేడు నరేంద్ర మోదీ దేశాన్ని అభివృద్ధి పథం లోకి తీసుకు వెళ్తున్నారని. నాడు ఒక్క ఓటు తో ప్రభుత్వాన్ని కోల్పోయిన కాంగ్రెస్ పార్లమెంట్ లో అవహేళన చేసిన సందర్భం లో దేశంలో కమలం వికసిస్తుంది అని వాజ్ పేయ్ చేసిన ఉపన్యాసం ఇప్పటికి ప్రతి కార్యకర్తకు స్ఫూర్తి అని అన్నారు.ఆ స్ఫూర్తితో నేడు నరేంద్ర మోడీ నేత్రుత్వంలో బీజేపీ అజేయ శక్తి



గా ఎదిగిందని వారి జీవన విధానం ప్రతి కార్యకర్తకు మార్గదర్శకం అనిఅన్నారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేరుగు హన్మంత్ గౌడ్, సినియర్ నాయకులు కోమల మహేష్, ధర్మపురి, మండల అధ్యక్షులు రమేష్,సతీష్,స్వామి, మచ్చ విశ్వస్, కన్నూరి భాస్కర్, రాజ్ కుమార్,రాకేష్,వీరేశం,చిరంజీవి, మహేందర్,అపర్ణ,సంపూర్ణ, యేసులత, శ్యామ్,మహేష్, రజిత,రమ్య ,తదితరులు పాల్గొన్నారు.


# అటల్ బీహార్ జన్మదినమే జాతీయ సుపరిపాలన దినం

## (డిసెంబర్ 25 అటల్ బీహార్ వాజ్పేయి జన్మదిన సందర్భంగా ఆయన జీవిత చరిత్ర స్పెషల్ స్టోరీ)

అగ్ని ధార డిసెంబర్ 25 (స్పెషల్ స్టోరీ)
(జి రామకృష్ణారెడ్డి సీనియర్ జర్నలిస్ట్ ):

అటల్ బిహారీవాజ్పేయిపార్టీలకు అతీతంగా భారతీయుల మనసులు,గెలిచిన నేత అటల్ బిహారీ వాజ్పేయి, తన నాయకత్వంతో నవ భారత నిర్మాణానికి బాటలు వేసిన నాయకుడు వాజ్పేయి,భారత పదో ప్రధాన మంత్రిగా, బీజేపీ కురువృద్ధుడుగా, పార్టీ తొలి అధ్యక్షుడిగా కీర్తి గడించిన మహానేత ఈనాడు మన మధ్యలేరు ఆయన వంద వ జన్మదిన సందర్భంగాఆయన గురించి తెలుసుకోవాల్సిన కొన్ని విషయాలు.అటల్ బిహారీ వాజపేయి డిసెంబర్ 25, 1924 న గ్వాలియర్, మధ్యప్రదేశ్ లోని ఒక మధ్యతరగతి బ్రాహ్మణ కుటుంబంలో జన్మించారు. ఆయన తల్లి కృష్ణాదేవి, తండ్రి కృష్ణబిహారీ వాజపేయి ఉపాధ్యాయుడు,ఒక కవి కూడా.

వాజ్పేయి గ్వాలియర్ లోని సరస్వతి శిశు మందిర్లో విద్యాభ్యాసం చేశారు వాజపేయి గ్వాలియర్ విక్టోరియా కళాశాలలో చేరి హిందీ, ఆంగ్లము, సంస్కృతంలో అత్యంత ప్రతిభావంతునిగా పట్టభద్రుడైనాడు ఆయన రాజనీతిశాస్త్రంలో ఎంఏ పట్టాను కాన్పూరులోని దయానంద ఆంగ్లో వైదిక కళాశాలనుండి పొందారు,ఎంఏ డిగ్రీని ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులైనారు.వాజపేయి 1939లో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (%=ూా%) లో చేరారు. బాబా ఆమ్టే ప్రభావంతో ఆయన 1940-44 లలో అధికార్ల శిక్షణా కేంద్రానికి హాజరైనాడు. ఆయన 1947 లో పూర్తి స్థాయి సేవకుడు అనగా ఆర్ఎస్ఎస్ ప్రచారక్ అయ్యాడు. ఆయన దేశ విభజన తర్వాత జరిగిన అల్లర్ల వల్ల న్యాయశాస్త్ర విద్యాభ్యాసాన్ని మధ్యలోనే ఆపేశాడు.1942 ఆగస్టులో క్విట్ ఇండియా ఉద్యమ సమయంలో వాజపేయి తన అన్న ప్రేమ్ తో కలిసి 23 రోజుల పాటు అరెస్టు కాబడిన సందర్భంలో వాజపేయికి తొలిసారిగా రాజకీయాలతో పరిచయమేర్పడింది.



జనసంఘ్ లో కీలకంగా.1951లో కొత్తగా ఏర్పడిన "భారతీయ జనసంఘ్" అనే రాజకీయపార్టీలో పనిచేయడానికి, ఆర్ఎస్ఎస్ దీన్ దయాళ్ ఉపాధ్యాయతో పాటు వాజపేయిని నియమించింది. ఈ సంస్థ ఆర్ఎస్ఎస్ కలిసి పనిచేస్తున్న రాజకీయ పార్టీ. ఆయన ఢిల్లీ కేంద్రంగా పనిచేస్తున్న పార్టీ యొక్క ఉత్తర విభాగానికి జాతీయ కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించారు.1957లో వాజపేయి బలరాంపూర్ నియోజకవర్గం నుండి భారతదేశ దిగువ సభ అయిన లోక్సభకు తొలిసారి ఆయనఎన్నికైనారు.వాజపేయి ప్రసంగాలు అద్భుతం ఈ క్రమంలో వాజపేయి తన వాగ్ధాటి, సంస్థాగతమైన నైపుణ్యాల కారణంగా జనసంఘ్ లో ముఖ్యనేతగా ఎదిగారు. దీన్ దయాళ్ ఉపాధ్యాయ మరణానంతరం జనసంఘ్ మొత్తం బాధ్యత వాజపేయిపై పడింది. 1968లో జనసంఘ్ జాతీయ అధ్యక్షునిగా ఎదిగారు. నానాజీ దేశముఖ్, బాల్రాజ్ మధోక్, లాల్ కృష్ణ అద్వానీ లతో కలిసి జనసంఘ్ ను జాతీయస్థాయి ప్రాముఖ్యతను సంతరించుకునే దిశగా నడిపించారు.

ఈ క్రమంలో వాజపేయి, జనసంఘ్, రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ నుండి వచ్చిన తన సహచరులను, ముఖ్యంగా దీర్ఘకాల స్నేహితులైన ఎల్ కే అద్వానీ, భైరాన్ సింగ్ షెకావత్ లను కలుపుకొని 1980 లో "భారతీయ జనతా పార్టీ" ని ఏర్పరచారు. ఆ తర్వాత వాజపేయి బిజెపి యొక్క మొట్టమొదటి అధ్యక్షునిగా ఉన్నారు. ఆయన జనతా ప్రభుత్వం తర్వాత వచ్చిన ఇందిరా కాంగ్రెస్ ప్రభుత్వానికి బలమైన విమర్శకునిగా అవతరించారు. వ్యవస్థాపక అధ్యక్షుడిగా1968 నుండి 1973 వరకు జనసంఘ్ పార్టీకి అధ్యక్షుడిగా పనిచేసిన వాజపేయి 1980 నుండి 1986 వరకు భారతీయ జనతా పార్టీకి వ్యవస్థాపక అధ్యక్షుడిగా పనిచేశారు. 3వ, 9వ లోక్సభలకు తప్పించి 14వ లోక్ సభ ముగిసేవరకు పార్లమెంటుకు ప్రాతినిధ్యం వహించారు వాజపేయి. ఆయన రెండుసార్లు రాజ్యసభకు కూడా ఎన్నికైనారు.ప్రధానిగా తొలిసారి 13రోజులు.1996లో తొలిసారిగా ప్రధానమంత్రి పదవి యోగం లభించినా.. అది 13 రోజులకే పరిమితమైంది. 1998లో రెండో పర్యాయం ప్రధానమంత్రి పదవి పొంది 13 మాసాలా పాలించారు. 1999లో 13వ లోక్సభ ఎన్నికల అనంతరం 3వసారి ప్రధానమంత్రి పదవి చేపట్టి 2004 వరకు(ఐదేళ్లపాటు) పదవిలో ఉన్నరు.2005 డిసెంబర్ నెలలో ముంబై లోని శివాజీ పార్కులో జరిగిన భారతీయ జనతా పార్టీ సిల్వర్ జూబ్లీ ర్యాలీలో వాజపేయి క్రియాశీల రాజకీయాలనుండి నిష్క్రమిస్తున్నట్లు ఆయన ప్రకటించి, క్రియాశీల రాజకీయాలకు దూరంగా ఉండి అనారోగ్యంతో 16 ఆగస్టు 2018లో ఆయభారతరత్నతో సహా అతనికి వరించిన అవార్డులు వరుసగా

1992, పద్మవిభూషన్,1994, లోకమాన్య తిలక్ పురస్కారం, 1994ఉత్తమపార్లమెంటేరియన్ అవార్డు,1994 భారతరత్న గోవింద్ వల్లభ్పంత్ అవార్డు,2014 భారతరత్న వంటి బహుమతులు ఆయనను వరించాయి.

వాజపేయి దేశానికి చేసిన విశేష సేవలకు గానూ నరేంద్ర మోడీ నాయకత్వంలోని భారత ప్రభుత్వం పుట్టినరోజు అయిన డిసెంబర్ 25ను " జాతీయ సుపరిపాలనా దినం" గా భారత ప్రభుత్వం ప్రకటించింది.

# హక్కులను తెలుసుకో మోసాల పట్ల మేలుకో

### టెక్నాలజీ తో పాటు హైటెక్ మోసాలు జరుగుతున్నాయి గంగవరం రామకృష్ణా రెడ్డి



అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా :ప్రతి వినియోగదారుడు తాను నష్ట పోయాను అని భావిస్తే మేల్కొని వినియోగం దారులకు వున్నా హక్కుల గురుంచి తెలుసుకొని పిర్యాదు చేయడము నష్టపరిహారము పొడవచ్చును అని గంగవరము రామకృష్ణారెడ్డి బుధవారం జాతీయ వినియోగదరుల హక్కుల దినోత్సవం సందర్భంగా అయన ఒక ప్రకటనలో తెలిపారు.

వినియోగదారుల హక్కుల దినోత్సవం సందర్భంగా ఆయన వారి హక్కులు, వస్తువు కొనుగోలుదారుకు జరిగిన నష్టం, పిర్యాదు చేవు విధానము ప్రతి వినియోగదారుడు తెలుసుకొని ఉండాలని ఈ సందర్భంగా ఆయన అన్నారు.

మానవుల జీవన విధానంలో టెక్నాలజీ పెరిగిపోయింది పెరిగిన జ్ఞానము తో పాటు వ్యాపారస్తుల మోసాలు కూడా పెరిగిపోయాయని, నిత్యవసర వస్తువుల నుంచి, విలాస వస్తువుల వరకు అన్నింటిలో, వ్యవసాయ ఉత్పత్తులు హెటల్లు బస్సులు విమానాలు వ్యాపారాలు బ్యాంకులు హాస్పిటల్లో విద్యా వ్యవస్థలు అన్నింటిలో వినియోగదారులకు మోసం జరుగుతుందని అందరికీ తెలిసిన ఇలా ఫిర్యాదు చేయాలి ఫిర్యాదు చేసిన మేలు జరుగుతుందా లేదా అనే సందేహంతో ఎవరు పెద్దగా దృష్టి దృష్టి పెట్టడం లేదని నలుగురిలో నారాయణ అందట్లో గోవిందా అన్నట్లుగా వినియోగదారులు నష్టపోతున్నారని, ప్రభుత్వ ప్రతి వినియోగదారుడు తాను నష్ట పోయాను అని భావిస్తే మేల్కొని వినియోగం దారులకు వున్నా హక్కుల గురుంచి తెలుసుకొని పిర్యాదు చేయడము నష్టపరిహారము పొడవచ్చును అని గంగవరము రామకృష్ణారెడ్డి బుధవారం జాతీయ వినియోగదరుల హక్కుల దినోత్సవం సందర్భంగా అయన ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారుల హక్కుల దినోత్సవం సందర్భంగా ఆయన వారి హక్కులు, వస్తువు కొనుగోలుదారుకు జరిగిన నష్టం, పిర్యాదు చేయు విధానము ప్రతి వినియోగదారుడు తెలుసుకొని ఉండాలని ఈ సందర్భంగా ఆయన అన్నారు. మానవుల జీవన విధానంలో టెక్నాలజీ పెరిగిపోయింది పెరిగిన జ్ఞానంతో పాటు వ్యాపారస్తుల మోసాలు కూడా పెరిగిపోయాయని, నిత్యవసర వస్తువుల నుంచి, విలాస వస్తువుల వరకు అన్నింటిలో, వ్యవసాయ ఉత్పత్తులు అయితేనేమి హెటల్లు, రవాణా,వ్యాపారాలు బ్యాంకులు,హాస్పిటల్లో, మెడిసిన్,విద్యా వ్యవస్థలు అన్నింటిలో వినియోగదారులకు మోసం జరుగుతుందని అందరికీ తెలిసిన ఎలా ఫిర్యాదు చేయాలి ఫిర్యాదు చేసిన మేలు జరుగుతుందా లేదా అనే సందేహంతో ఎవరు పెద్దగా దృష్టి పెట్టడం లేదని నలుగురిలో నారాయణ అందట్లో గోవిందా అన్నట్లుగా వినియోగదారులు నష్టపోతున్నారని, ప్రభుత్వము వినియోగదారుల కొరకు ఫిర్యాదు కేంద్రాలు ఏర్పాటు చేసినప్పటికీ ఫిర్యాదులు పెద్దగా లేవని అధికారులు కూడా వ్యాపారస్తుల మోసాల పట్ల చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ఆయన అన్నారు.

ప్రతి జిల్లా కేంద్రంలో వినియోగదారుల ఫిర్యాది కేంద్రాలు ఉన్నప్పటికీ అవి ఉన్నట్లుగానిపనిచేస్తున్నట్లుగాని సాధారణ ప్రజలకు తెలియదు, వినియోదారులు కొనుగోలు చేసిన వస్తువుల వలన నాష్టపోయినట్లు భావిస్తే ఒక తెల్ల కాగితం పైన వివరాలను సమర్పించి ఫిర్యాదు చేయవచ్చని ఫిర్యాదు చేసిన 40 గంటలలో విచారణ చేపట్టి వారికి న్యాయం చేసే చట్టాలు ఉన్నాయని ఆయన అన్నారు. ఆన్లైన్ ద్వారా కూడా వినియోగదారులు ఫిర్యాదు చేసుకోవచ్చు కానీ వినియోగదారుడు ఏ వస్తువును కొనుగోలు చేసిన వ్యాపారస్తుల నుంచి క్వాలిటీ రసీదు పొందాలని వాటిపైన సంతకాలు స్టాంపులు సరి అయిన తేదీలను ఉండే విధంగా చూసుకోవాలని ఆయన తెలిపారు. ఫిర్యాదు కేంద్రాలు ఏర్పాటు చేసినప్పటికీ ఫిర్యాదులు పెద్దగా లేవని అధికారులు కూడా వ్యాపారస్తులమోసలా పట్ల చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ఆయన అన్నారు.

ప్రతి జిల్లా కేంద్రంలో వినియోగదారుల ఫిర్యాది కేంద్రాలు ఉన్నప్పటికీ అవి ఉన్నట్లుగానే పనిచేస్తున్నట్లుగాని సాధారణ ప్రజలకు తెలియదు, వినియోదారులు కొనుగోలు చేసిన వస్తువుల వలన నాష్టపోయినట్లు భావిస్తే ఒక తెల్ల కాగితం పైన వివరాలను సమర్పించి ఫిర్యాదు చేయవచ్చని ఫిర్యాదు చేసిన 40 గంటలలో విచారణ చేపట్టి వారికి న్యాయం చేసే చట్టాలు ఉన్నాయని ఆయన అన్నారు. ఆన్లైన్ ద్వారా కూడా వినియోగదారులు ఫిర్యాదు చేసుకోవచ్చు కానీ వినియోగదారుడు ఈ వస్తువును కొనుగోలు చేసిన వ్యాపారస్తుల నుంచి క్వాలిటీ రసీదు పొందాలని వాటిపైన సంతకాలు స్టాంపులు సరి అయిన తేదీలను ఉండే విధంగా చూసుకోవాలని ఆయన తెలిపారు.

# కళ్యాణ్ లక్ష్మి షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**రైతులు పండించిన ప్రతి గింజను కటింగ్ లేకుండా కొనుగోలు చెపించే బాధ్యత మీ రాజన్నది..**

**సన్న వడ్లకు ? 500 /- రూపాయల బోనస్...**

**ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్**



**రామగుండం :** అంతార్గం మండలం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బుధవారం రోజున వివిధ గ్రామాలకు చెందిన 9 మంది కళ్యాణ లక్ష్మి మరియు షాది ముభారఖ్ లబ్ధిదారులకు రూ. 9లక్షల 10,44 విలువ గల చెక్కులను స్థానిక నాయకులతో మరియు అధికారులతో కలిసి పంపిణీ చేసిన పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామగుండం నియోజకవర్గం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ ఠాగూర్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ ఠాగూర్ మాట్లాడు తూ... కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పాలకుర్తి మండలం సంబంధించి 2వ సారి కల్యాణ లక్ష్మి ఢ షాది ముబారక్ చెక్కులను పంపిణి చేయడం జరుగుతుందని అలాగే కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి గా రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే 6 గ్యారంటీలను దశల వారిగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత విద్యుత్,ఆరోగ్య శ్రీ 10 లక్షలు, 500/- గ్యాస్, ఇవ్వడం జరుగుతుంది బిఆర్ఎస్ నాయకులు రైతు రుణమాఫీ జరగలేదని, రైతుబంధు ఇవ్వలేదని కేటీఆర్ పిలుపు ఇవ్వడంతో, ఆయన తాబేదారులు అక్కడక్కడ ధర్నాలు చేశారని అన్నారు. ధర్నాలు చేసే "ముందు ఒక్కసారి ఆలోచించాలని, గత పది సంవత్సరాల కాలంలో బిఆర్ఎస్ ప్రభుత్వం రెండుసార్లు రైతు రుణమాఫీ చేస్తామని, మోసం చేసిన విషయాన్ని గుర్తు చేసుకోవాల న్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన పది నెలల కాలంలోనే 70 శాతం పైగా రైతులకు రుణమాఫీ చేశామని తెలిపారు. గతంలో వారి ప్రభుత్వ హయంలో రైస్ మిల్లర్లతో కుమ్మక్కై క్వింటాలకు 10 నుండి 20 కిలోల వడ్ల కటింగ్ చేసిన బిఆర్ఎస్ నాయకులు ఏ ముఖం పెట్టుకొని రైతుల గురించి మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ మాట ఇచ్చి, మోసం చేసి, పారిపోయే పార్టీ కాదని, ఇచ్చిన మాట ప్రకారం రైతులందరికీ రుణమాఫీ చేస్తామని, రైతు భరోసాను అందిస్తామని, సన్న వడ్లకు ఈ సీజన్ నుండే ? 500 రూపాయల బోనస్ చెల్లిస్తామని స్పష్టం చేశారు. బిఆం ్ఎస్ పార్టీ అంటేనే అబద్ధాల పార్టీ అని అన్నారు. అనంతరం లబ్ధిదారులకు భోజనాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు ఆంతర్గం మండల తహసీల్దార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## బద్వేలులో ఘనంగా మాజీ మంత్రి వీరారెడ్డి 24,వ వర్ధంతి

**వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి**

**బద్వేలు :** బద్వేల్ లో బుధవారం దివంగత మాజీమంత్రి బి వీర రెడ్డి 24 వ వర్ధంతి వేడుకలు ఎంతో ఘనంగా జరిగాయి వీరారెడ్డి కుమార్తె మాజీ ఎమ్మెల్యే విజయమ్మ కుమారుడు టిడిపి సమన్వయకర్త రితేష్ కుమార్ రెడ్డి విజయమ్మ భర్త డాక్టర్ రవి కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో వర్ధంతి వేడుకలు జరిగాయి వీరంతా వీరారెడ్డి ఘాట్ వద్ద ఆయన విగ్రహానికి నివాళులు అర్పించారు టిడిపి పోలేట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసులు రెడ్డి ప్రొద్దుటూరు మాజీ ఎమ్మెల్యే లింగరెడ్డి పాటు ప్రముఖ రైల్వే కాంట్రాక్టర్ కూటమి నేత సూర్యనారాయణ రెడ్డి బద్వేలు బిజెపి నేత రోశన్న బద్వేలు నియోజకవర్గంలోని ఏడు మండలాల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు వీరారెడ్డి వర్ధంతి వేడుకల్లో పాల్గొన్నారు వీరితోపాటు బద్వేలు టిడిపి పట్టణ గ్రామీణ అధ్యక్షులు వెంగళరెడ్డి రవి కుమార్ రెడ్డి ప్రముఖ కాంట్రాక్టర్ నందగోపాల్ రెడ్డి పోరుమామిళ్ల సర్పంచ్ సుధాకర్ నాయుడు తెలుగుదేశం పార్టీ నాయకులు ఝాన్సీ పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీ మహిళ నాయకురాలు నాయకులు పాల్గొన్నారు అలాగే బిజెపి జనసేన పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు ఈ సందర్భంగా సంజీవిని ఆస్పత్రి వైద్యులు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు అలాగే డాక్టర్ రవి కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు ఈ సందర్భంగా సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు గతంలో కంటే ఈసారి వీరారెడ్డి వర్ధంతి వేడుకలు ఎంతో ఘనంగా జరిగాయి

## యేసుక్రీస్తు బోధనలు నేటి మానవ జీవితానికి శాంతి మార్గం

**క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన జువ్వాడి కృష్ణారావు**

**కోరుట్ల :** యేసుక్రీస్తు బోధనలు నేటి మానవ జీవితానికి శాంతి మార్గం చూపుతాయని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు జువ్వాడి కృష్ణారావు అన్నారు..క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ పర్వదినం సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు శు భాకాంక్షలు తెలిపారు.బుధవారం పట్టణంలోని చర్చిలో జరిగిన కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు పాల్గొని క్రీస్తు జన్మదినం సందర్భంగా నిర్వహించే కార్యక్రమమే క్రిస్మస్ అని ఏసుక్రీస్తు సర్వ మానవాళి శాంతి సౌభ్రాతృత్వాలను కోరుకున్నారని నేడు ప్రజలందరూ కూడా శాంతి ప్రేమ సుఖ సంతోషాలతో జీవించాలని అన్నారు. యేసుక్రీస్తు బోధనలు నేటి మానవ జీవితానికి శాంతి మార్గం చూపుతాయని జువ్వాడి కృష్ణారావు అన్నారు. ఈ కార్యక్రమంలో చర్చ్ ఫాదర్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు తిరుమల గంగాధర్, నాయకులు వార్డు కౌన్సిలర్ ఎంబెరి నాగభూషణం, నాయకులు పుప్పాల ప్రభాకర్, ఎలిశెట్టి భూమారెడ్డి, మ్యాకల నర్సయ్య, ఎడ్ల రమేష్, చిలువేరి విజయ్, క్రైస్తవ సోదరులు, పాల్గొన్నారు

## ఒకే రీఛార్జ్ ప్లాన్లో నెట్ ఫ్లిక్స్, అమెజాన్ ప్రైమ్ వంటి ఓటిటి సేవలు

**బిఎస్ఎన్ఎల్ వినియోగదారులకు కొత్త కొత్త ఆఫర్లు**

**హైదరాబాద్ :** ఇటీవల టెలికాం సంస్థలు రీఛార్జ్ ధరలు పెంచడంతో దేశంలోని అనేక వినియోగదారులు బిఎస్ఎన్ఎల్ సిమ్ కు పోర్ట్ చేసుకున్న విషయం తెలిసిందే. దీని కారణంగానే బిఎస్ఎన్ఎల్ తమ వినియోగదారులకు కొత్త కొత్త ఆఫర్లను తీసుకువస్తుంది. బిఎస్ఎన్ఎల్ వినియోగదారులకు కంపెనీ భారీ శుభవార్త చెప్పింది. ఈ టెలికాం సంస్థ త్వరలో కొన్ని అద్భుతమైన ఆఫలను తీసుకువస్తుంది. ఇందులో భాగంగా ఒకే రీఛార్జ్ ప్లాన్లో నెట్ ఫ్లిక్స్, అమెజాన్ ప్రైమ్ వంటి ఓటిటి సేవలను అందిస్తోంది.ఇటీవల ఎక్స్ వేదికగా బిఎస్ఎన్ఎల్ ఆస్క్ బిఎస్ఎన్ఎల్ ప్రచారాన్ని ప్రారంభించింది. దీనిలో చాలామంది వినియోగదారులు వివిధ ప్రశ్నలు అడిగారు. ఈ సమయంలోనే ఒక వినియోగదారుడు బిఎస్ఎన్ఎల్ లో ఓటిటి సేవలను ఎప్పుడు పొందుతాం అని ప్రశ్నించగా.. దీనిపై బిఎస్ఎన్ఎల్ స్పందిస్తూ.. త్వరలో నెట్ ఫ్లిక్స్, అమెజాన్ ప్రైమ్, ఇతర ఓటిటి సేవలు రానున్నాయని తెలిపింది. ప్రస్తుతం దీనిపై కసరత్తు చేస్తున్నామని తెలిపింది.బిఎస్ఎన్ఎల్ ఈ సిమ్ కూడా త్వరలో వస్తుందని కంపెనీ పేర్కొంది. తర్వాత సిమ్ కార్డ్ ని మార్చాల్సిన అవసరం ఉండదు. జియో, ఎయిర్ టెల్, ఐడియా రీఛార్జ్ ప్లాన్ల ధరలు భారీగా పెంచడంతో దేశంలోని సుమారు 55 లక్షలకు పైగా వినియోగదారులు బిఎస్ఎన్ఎల్ లో చేరిన విషయం తెలిసింది. దీని కారణంగా వినియోగదారులను ఆకర్షించేందుకు అనేక సరసమైన ప్లాన్లను బిఎస్ఎన్ఎల్ తీసుకువస్తోంది

## 70ఘనంగా క్రిస్టమస్ వేడుకలు



**వనపర్తి :** క్రిస్మస్ పర్వదినం సందర్భంగా వనపర్తి పట్టణంలోని కల్వరి టౌన్ చర్చి యందు క్రిస్ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి ఈ సందర్భంగా కల్వరి టౌన్ చర్చ్ పాస్టర్ జాన్ రాజు గారు ఏసుక్రీస్తు జననము గురించి బోధిస్తూ సువార్త ప్రకటించారు, అంతకుముందు ఉదయం ఏడు గంటలకు వనపర్తి పట్టణంలోని నర్సింగాయపల్లి దగ్గర ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంచిపెట్టారు, అనంతరం క్రైస్తవులందరూ శు భాకాంక్షలు తెలుపుకున్నారు, ఈ కార్యక్రమంలో కల్వరి టౌన్ చర్చ్ పాస్టర్ జాన్ రాజ్, చర్చి సెక్రటరీ గంధం ప్రసాద్, డి యాకోబు, కే కేశవులు, జాన్ మార్క్, గిద్యోను, గంధం పరంజ్యోతి, డీ జాను, డి రవికుమార్, జీడి ప్రభాకర్, గంధం భాస్కర్, గంధం రంగస్వామి, అరుణ్,గంధం రాజు, గంధం దాసు, టీచర్ ప్రసాద్, జీ రవి,గొర్ల దాసు, పాస్టర్ అమ్మ గ్రేస్ జాన్, రజిని, సువర్ణ, రేణుక, సుగుణ, కమల, బాలేశ్వరమ్మ, బాలమణి, , జయమ్మ, ఇందిరా, లతా, ఏమి మా, క్రిస్మస్ కేక్ కట్ చేసి హ్యాపీ హ్యాపీ క్రిస్మస్ మేరీ మేరీ క్రిస్మస్ అని శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## జాలి, దయ, క్షమాగుణం మానవాళికి బోధించిన మహనీయులు ఏసుక్రీస్తు

**రామగుండం మాజీ శాసనసభ్యులు పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్.**

**గోదావరిఖని :** జాలి, దయ, క్షమాగుణం మానవాళీకి బోధించిన మహనీయులు ఏసుక్రీస్తు అని రామగుండం మాజీ శాసనసభ్యులు పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్ అన్నారు. క్రీస్మస్ సందర్భంగా గోదావరిఖని పట్టణంలోని కల్వరి చర్చి, గౌతమినగర్ గ్లోరియస్ చర్చి లో ప్రార్దనలో మజీ ఎమ్మెల్యే చందర్ గారు పాల్గొన్నారు. కైస్తవులకు క్రీస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఈ క్రిస్మస్ మనందరికీ శాంతిని, సౌభ్రాతృత్వాన్ని, సహనాన్ని, క్షమాగుణాన్ని నేర్పుతుందన్నారు. ఎదుటివారి పట్ల జాలి, దయ, క్షమాగుణం కలిగి ఉండాలని ఏసుక్రీస్తు ప్రబోధించారన్నారు. తోటివారిని ప్రేమించండి, తోటి వారికి ఉపకారం చేయండి, పది మందికి సహాయం చేసినపుడే నీ జన్మ ధన్యమవుతుందని ప్రభువు చెప్పారన్నారు. తనను శిలువ వేసిన వారిని, తనను నానా మాటలు అన్నవారిని కూడా క్షమించండి అన్న గొప్ప దయామయుడు ఏసు క్రీస్తు అన్నారు. దేశంలో క్రిస్టమస్ పండుగను రాష్ట్ర పండుగగా జరిపిన ఒకే ఒక్క ముఖ్యమంత్రి తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు.

## శ్రీతేజ్ కుటుంబానికి రూ.2 కోట్ల పరిహారం : అల్లు అరవింద్




ఆర్‌టీసీ క్రాస్ రోడ్స్‌లోని సంధ్య థియేటర్ వద్ద డిసెంబర్ 4న రాత్రి జరిగిన తొక్కిసలాట ఘటనలో రేవతి అనే మహిళ మృతి చెందగా.. ఆమె కుమారుడు శ్రీతేజ్‌కు గాయాలవగా.. ప్రస్తుతం శ్రీతేజ్ కిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. కాగా ఇవాళ ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు, నిర్మాత అల్లు అరవింద్ తో కలిసి కిమ్స్ ఆస్పత్రిలో శ్రీతేజ్‌ను పరామర్శించారు. కుటుంబసభ్యులు, డాక్టర్లతో మాట్లాడి శ్రీతేజ్ ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రేవతి కుటుంబానికి పుష్ప టీం రూ.2 కోట్లు పరిహారం ప్రకటించింది. అల్లు అర్జున్ రూ.కోటి, సుకుమార్ రూ.50 లక్షలు, మైత్రీ మూవీ మేకర్స్ రూ.50 లక్షలు ప్రకటించగా.. పరిహారం చెక్కులను అల్లు అరవింద్ ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజుకు అందజేశారు. ఈ మేరకు అల్లు అరవింద్, దిల్ రాజు కలిసి శ్రీతేజ్ కుటుంబసభ్యులకు నేడు చెక్కు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీతేజ్ కుటుంబానికి మా తరపున మొత్తం రూ.2 కోట్ల పరిహారం అందజేస్తున్నామని.. శ్రీతేజ్ కోలుకుంటున్నాడని అల్లు అరవింద్ అన్నారు. శ్రీతేజ్ త్వరలోనే పూర్తిగా కోలుకుంటున్నామని ఆశిస్తున్నామన్నారు. అనంతరం దిల్ రాజు మాట్లాడుతూ..శ్రీతేజ్ త్వరగా కోలుకుంటున్నాడు. నిన్నటి నుంచి ఇప్పటివరకు రికవరీ వేగంగా ఉందన్నారు. శ్రీతేజ్ 72 గంటల నుంచి వెంటిలేటర్ లేకుండా ఉన్నాడు. పరిహారం సొమ్ము సద్వినియోగం అయ్యేలా చర్యలు తీసుకుంటామని అన్నారు.

## స్టైలిష్‌గా చిరంజీవి కొత్త లుక్



క్లాస్, మాస్, యాక్షన్, కామెడీ, డ్యాన్స్.. ఇలా ఏ జోనర్‌లోనైనా ప్రేక్షకులను ఇంప్రెస్ చేయాలంటే చిరంజీవి తర్వాతే ఎవరైనా అంటే అతిశయోక్తి కాదు. ఇండస్ట్రీకి బ్లాక్ బస్టర్ హిట్స్ ఇచ్చి మెగాస్టార్‌గా సక్సెస్‌ఫుల్ జర్నీని కొనసాగిస్తున్నాడు చిరు. గతేడాది చిరంజీవి టైటిల్ రోల్‌లో నటించిన భోళా శంకర్ బాక్సాఫీస్ వద్ద బోల్తా కొట్టింది. ఈ స్టార్ యాక్టర్ ప్రస్తుతం విశ్వంభర సినిమాతో బిజీగా ఉన్నాడని తెలిసిందే. మల్లిడి వశిష్ఠ దర్శకత్వంలో సోషియో ఫాంటసీ నేపథ్యంలో వస్తోన్న ఈ మూవీ షూటింగ్ దశలో ఉంది. తాజాగా చిరు స్టైలిష్ లుక్‌తో కెమెరాకు స్టన్నింగ్ ఫోజులిచ్చాడు. చిరంజీవి బ్లాక్ గాగుల్స్ పెట్టుకుని గ్రీనరీలో మెస్మరైజింగ్ మ్యానరిజంతో ఫొటోలు దిగాడు. ఇప్పుడీ ఫొటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఏజ్ అనేది కేవలం ఓ నంబర్ మాత్రమేనంటూ తాజా స్టిల్స్‌తో చెప్పకనే చెబుతూ.. యంగ్ హీరోలకు పోటీనిచ్చేందుకు రెడీ అంటున్నాడు చిరు . ఇంతకీ చిరంజీవి సర్‌ప్రైజ్ లుక్‌లో కనిపించడం వెనుక స్పెషలేమైనా ఉందా..? అంటూ తెగ చర్చించుకుంటున్నారు అభిమానులు, సినీ జనాలు. విశ్వంభర చిత్రాన్ని 2025 జనవరి 10న గ్రాండ్‌గా విడుదల చేయనున్నట్టు మేకర్స్ ఇప్పటికే ప్రకటించారు. ఈ చిత్రాన్ని యూవీ క్రియేషన్స్ బ్యానర్‌పై వంశీ, ప్రమోద్ విక్రమ్ తెరకెక్కిస్తుండగా.. ఆర్‌ఆర్‌ఆర్ ఫేం లెజెండరీ మ్యూజిక్ డైరెక్టర్ ఎంఎం కీరవాణి బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, సంగీతం అందిస్తున్నారు. ఇప్పటికే లాంచ్ చేసిన విశ్వంభర టైటిల్ లుక్, కాన్సెప్ట్ వీడియో మిలియన్ల సంఖ్యలో వ్యూస్ రాబడుతూ.. సినిమాపై అంచనాలు పెంచేస్తున్నాయి. మరోవైపు దసరా డైరెక్టర్ శ్రీకాంత్ ఓదెల డైరెక్షన్‌లో ఓ సినిమాకు సంతకం చేశాడు చిరు.



## క్రిస్మస్ స్పెషల్ పోస్టర్..

### బాలకృష్ణ డాకు మహారాజ్ టీం ఇదే

నందమూరి బాలకృష్ణ టైటిల్ రోల్ పోషిస్తున్న చిత్రం డాకు మహారాజ్ ఎన్‌బీకే 109గా తెరకెక్కుతున్న ఈ మూవీకి బాబీ దర్శకత్వం వహిస్తున్నాడు. జనవరి 12న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. కాగా మేకర్స్ క్రిస్మస్ కానుకగా స్పెషల్ పోస్టర్ విడుదల చేశారు. క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేస్తూ సినిమాలోని లీడ్ క్యారెక్టర్లను పరిచయం చేశాడు. బాలకృష్ణ ఓ వైపు గండ్రగొడ్డలి చేతబట్టి కనిపిస్తుండగా.. మరోవైపు ఊర్వశి రౌటేలా పిస్తోల్ పట్టుకుంది. బాబీడియోల్, ప్రగ్యాజైశ్వాల్, శ్రద్ధాశ్రీనాథ్ పాత్రలు ఎలా ఉండబోతున్నాయో హింట్ ఇచ్చేశాడు. తాజా లుక్ సినిమాపై సూపర్ హైప్ క్రియేట్ చేస్తోంది. ఇప్పటికే విడుదల చేసిన హై ఎనర్జిటిక్ నెట్టింట వైరల్ అవుతోంది. ఈ మూవీలో బాలీవుడ్ డ్యాన్సింగ్ క్వీన్ ఊర్వశి రౌటేలా, శ్రద్ధా శ్రీనాథ్ ఫీమేల్ లీడ్ రోల్స్ పోషిస్తుండగా.. బాబీ డియోల్ విలన్‌గా నటిస్తున్నాడు. ప్రగ్యాజైశ్వాల్, చాందినీ చౌదరి ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ మూవీని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమా బ్యానర్లపై సూర్యదేవర నాగవంశీ , సాయి సౌజన్య సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు. టెక్సాస్‌లోని డల్లాస్‌లో 2025 జనవరి 4న Texas Trust CU Theatreలో సాయంత్రం 6 గంటల నుంచి ప్రీ రిలీజ్ ఈవెంట్ జరుగనుంది.

## నేను రాత్రంతా తాగేవాడిని..

### తన వ్యసనాల గురించి అమీర్‌ఖాన్ షాకింగ్ కామెంట్స్



ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలో ఉన్న లీడింగ్ యాక్టర్లలో టాప్‌లో ఉంటాడు బాలీవుడ్ స్టార్ యాక్టర్ అమీర్ ఖాన్ ప్రస్తుతం నిర్మాతగా, యాక్టర్‌గా బిజీగా ఉన్న అమీర్ ఖాన్ హీరోగా సితారే జమీన్ పర్ చేస్తున్నాడు. తాజాగా తన వ్యసనాల గురించి షాకింగ్ విషయాలు బయటపెట్టాడు అమీర్ ఖాన్. తన కెరీర్‌లో ఒక్కోసారి రాత్రంతా తాగేవాడినన్నాడు. బీటౌన్ మిస్టర్ పర్‌ఫెక్ట్ బ్రాండ్ ఇమేజ్ ఉన్నప్పటికీ.. అమీర్‌ఖాన్ తనకు తాను అంతర్గతంగా చాలా సమస్యలతో పోరాడాల్సి వచ్చిందంటూ చెప్పుకొచ్చాడు. ఓ చిట్‌చాట్‌లో దీని గురించి అమీర్ ఖాన్ మాట్లాడుతూ.. నేను మద్యానికి బానిసను. అంతేకాదు నేను రాత్రంతా తాగిన సందర్భాలు ఉన్నాయి. నా వ్యక్తిగత ఆరోగ్యం, శ్రేయస్సుతో సంబంధం లేకుండా స్మోక్ చేసేవాడిని. ఈ అలవాట్లు నా జీవితానికి, నా కెరీర్‌కు కూడా హానికరమని నాకు బాగా తెలుసు, కానీ నేను మాత్రం వాటిని అంతం చేయలేకపోయాను. ఈ క్రమంలో నేను సినిమాను ఎక్కువగా ప్రేమించడం మొదలుపెట్టాను. అదే నా జీవితాన్ని మార్చింది. సినిమా పట్ల నాకున్న ప్రేమ నా వ్యసనాలకు చెక్ పెట్టేలా చేసింది. అలా చివరికి నా అలవాట్లను వదిలిపెట్టానంటూ చెప్పుకొచ్చాడు అమీర్ ఖాన్. సితారే జమీన్ పర్ సినిమాకు అమీర్ ఖాన్ నిర్మాతగా కూడా వ్యవహరిస్తున్నాడు. మరోవైపు రజనీకాంత్ టైటిల్ రోల్‌లో నటిస్తోన్న కూలీలో అతిథి పాత్రలో నటిస్తున్నాడు. హెూంబ్యానర్ అమీర్ ఖాన్ ప్రొడక్షన్స్‌పై సన్నీడియోల్, ప్రీతి జింటా కాంబోలో తెరకెక్కుతున్న పీరియాడిక్ యాక్షన్ డ్రామా లాహోర్ 1947 చిత్రాన్ని తెరకెక్కిస్తున్నాడు.

Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli Pin co.505172 State Telangana
TITLE CODE:TELTEL02040 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com